రండి.. ఓటరుగా నమోదవ్వండి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ చేయని, ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు తప్పుగా నమోదు చేసిన ఓటర్లకు అధికారులు నోటీసులు జారీచేశారు. ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితాను జులై 30న విడుదల చేశారు. దీనిపై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణకు ఈనెల 30తో గడువు ముగియనుంది. నోటీసులు జారీచేసిన ఓటర్లకు సంబంధించి విచారణ పూర్తిచేశారు. ఓటర్ల నుంచి అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణకు పట్టణాలు, గ్రామాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నూతన ఓటరుగా నమోదు కోసం ఫారం-6, తొలగింపు/అభ్యంతరాలపై ఫారం-7, చిరునామా మార్పు, పేర్లలో తప్పుల సవరణపై ఫారం-8 దరఖాస్తులను ఓటర్ల నుంచి స్వీకరిస్తారు. ప్రత్యేక డ్రైవ్ ఆదివారంతో (ఈ నెల 30) ముగియనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారు. కొత్తగా ఓటు హక్కు పొందాలనుకునేవారు ఫారం-6 దరఖాస్తులు నింపి, బీఎల్‌వోలకు అందజేయాలని అధికారులు సూచిస్తున్నారు.

ఆర్చరీలో దక్షిణ భారత ఛాంపియన్‌గా అజయ్‌రెడ్డి

నాన్‌కేడర్ ఎస్పీ రాజశేఖర్‌రాజు చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంటున్న అజయ్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలోని బీవీ రెడ్డి పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న అజయ్‌రెడ్డి కర్నూలులో ఇటీవల జరిగిన సీబీఎస్ఈ దక్షిణ భారత స్థాయి ఆర్చరీ (విలువిద్య) పోటీల్లో ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నాడు. శనివారం పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాన్‌కేడర్ ఎస్పీ చేతుల మీదుగా ట్రోఫీ అందజేశారు. ఆర్చరీలో 40 మీటర్లు, 30 మీటర్ల విభాగాల్లో 529 పాయింట్లు సాధించి స్వర్ణ పతకం అందుకోవడం హర్షణీయమన్నారు. పాఠశాల నిర్వాహకురాలు సౌమిని రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ బెంజిమిన్, ప్రిన్సిపల్ కౌసల్య, కోచ్ ధనుంజయ పాల్గొన్నారు.

బోరుమంటున్నారు..!

- అన్నదాతల భగీరథ ప్రయత్నం
- ఎన్టీఆర్ జలసిరి అమలుచేస్తేనే ప్రయోజనం

ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ, బైరెడ్డిపల్లె: జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంటలను కాపాడుకోవడానికి అన్నదాతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఉన్న బోర్లనే మరింత లోతు చేయడం, కొత్తగా బోర్లు వేసేందుకు సమాయత్తమవుతున్నారు. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లోనూ లోటు వర్షపాతం నమోదైతే మాత్రం లెక్కకు మిక్కిలిగా బోర్లువేసే దుస్థితి తలెత్తుతుంది. అదే జరిగితే అన్నదాతలు మరింతగా అప్పుల ఊబిలోకి కూరుకుపోవడం ఖాయం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వమే ఆదుకోవాలని, 'ఎన్టీఆర్ జలసిరి' పథకం కింద ఉచితంగా బోర్లు వేయాలని విన్నవిస్తున్నారు.

గోపినగర్‌లో మిరప పంటను కాపాడుకోవడానికి బోరు వేస్తున్న దృశ్యం

నెత్తిన రూ.2 లక్షల అప్పు

బైరెడ్డిపల్లె మండలం శెట్టిపల్లెకు చెందిన బాబయ్య అనే రైతు టమాట, మొక్కజొన్న, పశుగ్రాసం సాగు చేశారు. మామిడి తోట కూడా ఉంది. ఏడాది కిందట రూ.2 లక్షలు ఖర్చుచేసి బోరు వేశారు. టమాటాకు రూ.40 వేలు ఖర్చు చేసినా కనీసం పెట్టుబడి రాలేదు. ప్రస్తుతం బోరు ఎండిపోవడంతో పంటలు, పశువుల మేతకు అవసరమైన గడ్డిని కాపాడుకోవడానికి మరో బోరు వేశారు. 900 అడుగులు వేసేందుకు అన్ని ఖర్చులు కలిపి రూ.1.70 లక్షలు అయింది. ఇలా రెండు బోర్లు, పంట సాగుకు కలిపి రూ.4.50 లక్షలు అప్పు చేయాల్సి వచ్చింది.

శెట్టిపల్లెలో టమాటను కాపాడుకోవడానికి వేస్తున్న బోరు

1300 అడుగులు తవ్వినా చుక్కనీరు లేదు

కుప్పం మండలం నూలుకుంట పంచాయతీ గోపినగర్‌కు చెందిన క్రెప్పతోపాటు మరో మహిళా రైతు భారతి ఉమ్మడిగా వ్యవసాయం చేస్తున్నారు. పదేళ్ల కిందట దాదాపు వెయ్యి అడుగుల్లో బోరు వేయగా నీళ్లు వచ్చాయి. ఈ ఏడాది వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటాయి. 20 సెంట్లలో వేసిన మిరప, దాదాపు ఎకరాలో సాగుచేసిన పశుగ్రాసానికి నీరు లేకుండా పోయింది. దాంతో 1,300 అడుగుల వరకు బోరు వేసినా చుక్కనీరు పడలేదు. ఇందుకు రూ.2 లక్షలు ఖర్చు చేశారు. గతంలోని బోరునే మరో 200 అడుగుల లోతు చేయడంతో ఈసారి నీళ్లు పడ్డాయి. ఇందుకు మరో రూ.లక్ష వెచ్చించారు. మోటారు, ఇతర సామగ్రి కలిపి ఇప్పటివరకు రూ.4 లక్షలు ఖర్చయిందని రైతులు వాపోయారు.

1500 అడుగుల వరకు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో కొన్నిచోట్ల 200 అడుగుల నుంచి 500 అడుగుల లోతులో నీరు వస్తోంది. కొన్నిచోట్ల వెయ్యి అడుగుల వరకు వెళ్తున్నారు. పశ్చిమ నియోజకవర్గాల్లో కనీసం 800 అడుగుల లోతులో భూగర్భ జలమట్టం ఉంది. బైరెడ్డిపల్లె, వి.కోట, శాంతిపురం, గుడుపల్లె, కుప్పం మండలాల్లో 1,500 అడుగుల వరకు బోర్లు వేస్తున్నారు.

రూ.3.30 లక్షల వరకు

శ్రీకాళహస్తి, నగరి, సత్యవేడు, వెంకటగిరిలో బోరు వేయడానికి అడుగుకు రూ.120-125 తీసుకుంటున్నారు. 300 అడుగుల వరకే ఈ ధర ఉంటోంది. ఇది దాటితే అడుగుకు రూ.130- రూ.140 వసూలు చేస్తున్నారు. పడమటి ప్రాంతంలో ప్రారంభ ధరే అడుగుకు రూ.130-135గా ఉంది. వెయ్యి అడుగులు వేయాలంటే బోరు ఖర్చులకే రూ.1.50 లక్షలు- రూ.1.70 లక్షలు ఖర్చవుతోంది. మోటారుకు అదనంగా రూ.1.80 లక్షల వరకు వెచ్చించాలి. ఇలా వెయ్యి అడుగులకు రూ.3.30 లక్షల వరకు రైతులు చెల్లిస్తున్నారు. ఈ మొత్తాన్ని అధిక శాతం మంది అప్పుగానే తెస్తున్నారు. ఒక్కోసారి రుణం సమకూర్చుకుని బోరు వేసేలోపు పంట ఎండిపోతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

త్వరగా బోర్లు వేయిస్తేనే: వైకాపా హయాంలో వైఎస్ఆర్ జలకళ కింద ఉమ్మడి జిల్లాలో 500 బోర్లు కూడా వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. కరవు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పథకాన్ని అమలుచేస్తే రైతులకు ఉపశమనం లభిస్తుంది.

చిత్తూరు జిల్లాలో ఖరీఫ్‌లో పంటల సాగు విస్తీర్ణం (ఎకరాల్లో) ఇలా..

పంట	సాధారణ సాగు	సాగైంది
వరి	22,407	5,310
సజ్జలు	1,621	458
వేరుసెనగ	54,123	7,499
చెరకు	16,207	11,564
ఇతర పంటలు	15,028	13,855
మొత్తం	1,09,386	38,686

- చిత్తూరు జిల్లాలో బోర్ల కింద పంటల సాగు: 2.20 లక్షల ఎకరాలు

MAGNA SALES AND TECHNOLOGIES
(LEADING DISTRIBUTOR OF INDUSTRIAL MAINTENANCE PRODUCTS & BEARINGS)
URGENTLY REQUIRES
❖ACCOUNTS EXECUTIVE (2 No's - Tada / Sri City / Gummudipoondi)
❖DELIVERY EXECUTIVE (Tada, Nellore)
❖SALES COORDINATOR (2 No's - Tada / Sri City)
❖SALES ENGINEER (4 No's - Nellore, Tirupati, Kadapa, Sullurupeta)
Nr. TMC Hotel, Pudi Village, Tada Mandal, Tirupathi Dist, AP-524401
Email CV: careers@groupmagna.net
CALL HR: 9618156333

తెలుగు భాషా పురస్కారం

పలమనేరు, న్యూస్‌టుడే: తెలుగుభాషా పురస్కారాన్ని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ప్రధాన కార్యదర్శి పుష్ప అందుకున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కార్యదర్శి ఎస్ఎస్‌రావత్ ఆమెకు పురస్కారం అందించారు. తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షుడు పూల త్రివిక్రమ్, భాషా సాంస్కృతిక ఛైర్మన్ తేజస్విని కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్కారంతోపాటు రూ.25 వేల నగదు అందించారు. తెలుగుభాషకు ఆమె చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించింది.

మంత్రి దుర్గేష్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పుష్ప

క్రీడా పండగలో కానుకల వెల్లువ

- పండగ వాతావరణంలో 'అమరావతి ఛాంపియన్‌షిప్-2.0' ముగింపు సభ

ఖోఖో అండర్-17 బాలికల విభాగం మొదటి స్థానం సాధించిన చిత్తూరు జట్టు

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీల విజేతలకు ట్రోఫీ, పతకాల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ముఖ్యఅతిథులుగా స్పీకర్ అయన్నపాత్రుడు, క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సర్వేపల్లి, తిరుపతి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులు విచ్చేశారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం అంతర్జాతీయ, జాతీయ క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు, అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలకు ట్రోఫీలు, పతకాలను ప్రదానం చేశారు.

నగదు ప్రోత్సాహకాలు

అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచిన క్రీడాకారులకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రూ.8.80 కోట్ల నగదు ప్రోత్సాహకాలను వారివారి ఖాతాల్లో జమచేశారు. కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్‌లిఫ్టింగ్‌లో రజత పతకం సాధించిన విజయనగరం జిల్లాకు చెందిన అజయ్‌బాబుకు రూ.35 లక్షలు, ఖోఖో ప్రపంచకప్‌లో మెరిసిన బాపట్ల జిల్లాకి చెందిన శివారెడ్డికి రూ.22.50 లక్షలు, భారత అంధుల మహిళా క్రికెటర్లు కరుణకుమారికి రూ.15 లక్షలు, దీపకకు రూ.10 లక్షలు, భారత అంధుల క్రికెట్ మాజీ కెప్టెన్ అజయ్‌కుమార్ రెడ్డికి రూ.2.50 లక్షలు, బాల్‌బ్యాడ్మింటన్ జాతీయస్థాయి క్రీడాకారులు 76 మందికి రూ.42 లక్షలు, ఖేలో ఇండియా 34 మంది రాష్ట్ర విజేతలకు రూ.40 లక్షలు, రోలర్ స్కేటింగ్ జాతీయ స్థాయి 68 మంది విజేతలకు రూ.1.65 కోట్లు, ఇతర క్రీడాకారులకు నగదు జమచేశారు. పారా క్రీడాకారులు రూ.1.26 కోట్లు నగదు చెక్కును అందుకున్నారు. గతంలో పతకాలు సాధించినా గుర్తింపునకు నోచుకోని తమను, ప్రస్తుత ప్రభుత్వం పిలిచి మరీ వేదికపై సత్కరించడంపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పారా అథ్లెట్లకు దక్కిన గౌరవంతో వారు భావోద్వేగానికి గురయ్యారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పలువురు క్రీడాకారులు తమ మనోభావాలు పంచుకున్నారు.

భవనములు అద్దెకు కావలెను
రాష్ట్రంలో పేరెన్నికగన్న విద్యాసంస్థ తమ కాలేజీలను నడుపుటకు అనుకూలంగా ఉన్న కట్టిన భవనములు చిత్తూరు నందు క్రింద పేర్కొనబడిన పరిమాణంలో అద్దెకు కావలెను. బస్టాండ్ - బస్టాప్ పరిసర ప్రాంతాల్లోని భవనములకు ప్రాధాన్యత ఇవ్వబడును.
♦ భవన వైశాల్యము 20000 నుండి 30000 చ॥అ॥లు వుండాలి.
♦ కనీసము 25 గదులు కలిగి ఉండవలెను.
♦ ఒక్కొక్కగది విస్తీర్ణము కనీసము 400 చ॥అ॥ కలిగి ఉండవలెను.
భవనములు సిద్ధంగా వున్నా, లేదా కట్టించి ఇచ్చుటకు ఆసక్తి వున్న యజమానులు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించండి.
Cell: 8341024666, 7386336662

అడ్డొస్తే బెదిరించి.. అక్రమంగా తరలించి

- సరిహద్దు దాటుతున్న మట్టి, ఇసుక

బలిజకండ్రిగలో తవ్వకాలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర సరిహద్దుల్లో మట్టి, గ్రావెల్ అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కొండలు, గుట్టలను యథేచ్ఛగా తవ్వేస్తూ తరలిస్తున్నారు. ముఖ్యంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు తమిళనాడు రాష్ట్రంతో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద కొండలు ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం వాటిని కొందరు కరిగించి కనుమరుగు చేస్తున్నారు. తమిళ రాష్ట్రంలో నిబంధనలు కఠినంగా ఉండటంతో వారంతా ఆంధ్రాకు వస్తున్నారు. దీనికి తోడు ఇక్కడ వ్యాపారులు సైతం మట్టి, ఇసుకను కొండలు, నదుల నుంచి తవ్వించి తరలించేస్తున్నారు. రూ.కోట్లు ఖాతాల్లో వేసుకుంటున్నారు.

ఈ ప్రాంతాల్లో ఎక్కువ..

గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలో పాలసముద్రం, కార్వేటినగరం, శ్రీరంగరాజపురం, గంగాధరనెల్లూరు మండలాలు తమిళనాడు పక్కనే ఉన్నాయి. ఆ రాష్ట్రంలో ఎర్ర మట్టికి డిమాండ్ ఎక్కువ. దీంతో ఇక్కడ నుంచి తరలిస్తున్నారు. పాలసముద్రం మండలంలోని బలిజకండ్రిగ, వనదుర్గాపురం, కార్వేటినగరం మండలంలోని ఆర్‌కేవీబీ పేట, కార్వేటినగరం, గంగాధర నెల్లూరు మండలంలోని వింజం, వేల్కూరు, చిన్నవేపంజేరి, పీవీ పురం, కేవీ పురంలో కొండలు, చెరువులు, గుట్టల్లో నుంచి తవ్వకాలు ఎక్కువగా సాగుతున్నాయి.

తమిళనాడు నుంచి వచ్చిన టిప్పర్లు

నేరుగా టిప్పర్లతో..

ట్రాక్టర్లలో పరిమాణం తక్కువగా ఉంటుందని పొక్లెయిన్ల ద్వారా తవ్వకాలు చేపట్టి టిప్పర్లలో రవాణా చేస్తున్నారు. రోజూ వందకు పైగా టిప్పర్లు సరిహద్దులు దాటుతున్నాయి. అక్కడ లోడు రూ.10 వేల నుంచి రూ.20 వేల మధ్య పలుకుతుంది. ఈ ప్రక్రియ ఇలానే కొనసాగితే చెరువుల్లోని సారవంతమైన మట్టి లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. పక్క రాష్ట్రంతో పాటు మట్టిని స్థానికంగా ఉన్న కొన్ని లేఔట్లకు, పొలాల చదునుకు తరలిస్తున్నారు.

రవాణాలో ఆరితేరి

గత వైకాపా హయాం నుంచి అక్రమ రవాణా కొనసాగుతోంది. ఆ పార్టీ నాయకులు ఇప్పటికే అందులో ఆరితేరిపోయారు. ఈ క్రమంలో కూటమి నాయకులు కొందరు వారితో కలిసిపోయారు. వీరు కొంత మొత్తం భాగం వారికి చెల్లిస్తూ మట్టి తరలిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నించినా, అడ్డుకున్నా అధికార పార్టీ నేతలమని, ఎవరు అడ్డుకుంటారో చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.

ప్రత్యేక దాడులు చేస్తాం..

అక్రమంగా మట్టి రవాణా చేసే వారిపై ప్రత్యేక దాడులు చేసి అరికడతాం. మట్టి తవ్వకాలు, రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తాం. సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా వేసి అక్రమ రవాణాను నివారిస్తాం. **- శ్రీనివాసులు, ఆర్డీవో, చిత్తూరు**

గ్యాస్ కనెక్షన్ ఈకేవైసీకి రేపే ఆఖరు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: వంట గ్యాస్ కనెక్షన్‌కు ఈకేవైసీ నమోదు గడువు సోమవారంతో ముగియనుందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటరాముడు తెలిపారు. వాస్తవంగా యాక్టివ్‌గా ఉన్న కనెక్షన్లను గుర్తించేందుకు ఇంధన సంస్థలు తప్పనిసరి చేశాయి. లేకపోతే సిలిండర్ బుకింగ్ అవకాశం ఉండదన్నారు. ● **ఐదు శాతం పెండింగ్..:** జిల్లాలో 5.09 లక్షల ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లున్నాయి. ఇప్పటి వరకు సుమారు 95 శాతం గ్యాస్ కనెక్షన్లకు ఈకేవైసీ పూర్తయిందని, ఐదు శాతం కనెక్షన్లకు చేయాల్సి ఉందని డీఎస్వో తెలిపారు.

ఎస్సీ మహిళలకు విదేశీ ఉపాధి అవకాశం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన 60 మంది ఎస్సీ మహిళలకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరీష్‌కోలా పేర్కొన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ (ఎన్ఎస్‌డీసీ) ద్వారా ఇజ్రాయెల్‌లో హోమ్ బేస్డ్ కేర్ గివర్ (ఇంటి ఆధారిత సంరక్షకురాలు) ఉద్యోగాల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పిలుపునిచ్చారు. 25-45 ఏళ్ల వయసు, కనీస విద్యార్హత 10వ తరగతి, ఎత్తు 1.5 మీటర్లు, 45 కిలోల బరువు ఉండి, ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఉండాలన్నారు. వివరాలకు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో లేదా 99594 03234, 99590 15657 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అమ్మ భాష తెలుగు



శాంతిపురం మండలం తుమ్మిశిరోడ్డులోని నోబుల్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. 900 మంది విద్యార్థులు 'అమ్మ భాష తెలుగు' అక్షరాల ఆకృతిలో నిల్చొని ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

KMM INSTITUTE OF POSTGRADUATE STUDIES
E-Mail: kmmips@gmail.com | website: kmmips.ac.in
By Anil Memorial Educational Foundation
Ramireddypalli, Rangampet Road, Tirupati - 517 102
ADMISSIONS Open
MCA SEATS : 180
ICET CODE MCA KMMC
Special Fee Concession to ICET Rankers
Placement Training and Assistance
Online Job Oriented Computer Free Courses
No Building Fee No Donation 96426 74353
MCA-PRINCIPAL 98855 20414, 98667 42584

PARIKAR
Transforming Business Support Services
An established ISO Certified leading BPO company in Tirupati, successfully operating for over 10 years.
URGENT REQUIREMENT – PROCESSING EXECUTIVES
Qualification : Graduates
Key Requirement : Proficiency in English – Reading, Writing & Speaking.
Skills : Good communication skills, keyboard skills, attention to detail and willingness to learn.
Preference : Insurance Operations experience preferred.
Immediate Joiners Preferred
Parikar Business & Knowledge Services (P) Ltd.
4th Floor, Ecco Greens Tech Hub,
Upadhyaya Nagar, Tirupati - 517 501
www.parikar.net
: 92475 24428 / 92475 24429 / 84999 52497

వేగంగా మామిడి రైతుల వివరాల నమోదు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: తోతాపురి మామిడి రైతుల వివరాల నమోదు వేగంగా కొనసాగుతోందని జిల్లా ఉద్యాన శాఖ డీడీ సతీష్ తెలిపారు. ప్రభుత్వం తోతాపురి మామిడి టన్నుకు రూ.4 వేల ప్రోత్సాహక నగదు ప్రకటించిందన్నారు. మామిడి గుజ్జు పరిశ్రమలు, ర్యాంపులు, మండీలకు సుమారు 3.75 లక్షల టన్నుల తోతాపురి మామిడిని దాదాపు 36 వేల మంది రైతులు తరలించారన్నారు. వారి వివరాలను అంతర్జాలంలో నమోదు చేస్తున్నామన్నారు. అర్హులకు ప్రోత్సాహక నగదు జమ చేస్తామన్నారు.

104FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

నేడు నీట్ పీజీ పరీక్షలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నీట్ పీజీ-2026 పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శనివారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఆదివారం జరగనున్న పరీక్షకు 594 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు.

గణనాథుడి ప్రాశస్త్యం.. విశ్వవ్యాప్తం

ముఖాముఖి

వి.సురేంద్ర బాబు, పాలక మండలి ఛైర్మన్

కాణిపాకం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ ప్రాశస్త్యం విశ్వవ్యాప్తం చేయనున్నామని పాలక మండలి ఛైర్మన్ వి.సురేంద్రబాబు అలియాస్ మణినాయుడు పేర్కొన్నారు. కొత్త పుష్కరిణి, కల్యాణ మండపాలతోపాటు ఆలయంలో జరుగుతున్న పనుల గురించి 'న్యూస్‌టుడే'కు వివరించారు.

వేగంగా పనులు..

పాలకమండలి ఆధ్వర్యంలో తొలిసారి జరుగుతున్న బ్రహ్మోత్సవాలను (సెప్టెంబరు 14 నుంచి అక్టోబరు 4 వరకు) కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే పనులు ప్రారంభించాం. ఆలయాలకు రంగులు వేస్తున్నారు. విద్యుత్తు అలంకరణలు జరుగుతున్నాయి. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడీ, ఎమ్మెల్యే మురళీ మోహన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించాం. సెప్టెంబరు 2న మరో సమావేశం జరగనుంది.

ఐదువేల మందికి అన్నదానం..: సాధారణ సమయాల్లో రోజుకు 3,500 మందికి అన్నదానం చేస్తున్నాం. బ్రహ్మోత్సవాల్లో ఈ సంఖ్య ఐదువేలకు పెంచుతాం. రాత్రివేళ భక్తులకు అల్పాహారం అందిస్తాం.

రూ.25 కోట్ల తితిదే నిధులు

ఆలయాభివృద్ధికి తితిదే రూ.25 కోట్లు అందజేసింది. మరో రూ.8 కోట్లతో రెండు కల్యాణ మండపాలు, అధునాతన వసతులతో అతిథిగృహం నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. ఉత్సవాలు అయ్యాక టెండర్లు పిలుస్తాం. రూ.4 కోట్లతో కొత్త పుష్కరిణి పనులు త్వరలో ప్రారంభిస్తాం. రూ.20 కోట్లతో దుకాణ సముదాయం, బస్టాండు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేశాం. దాతలు అందించిన రూ.కోటితో అన్నదానం, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన షెడ్ల పనులు తుది దశకు వచ్చాయి.

భక్తులకు అనుమతి..

ప్రస్తుతం ఆలయంలో మూడు కాలాలు పంచామృతాభిషేకం, రెండు కాలాలు క్షీరాభిషేకం నిర్వహిస్తున్నారు. ఒక్కో అభిషేకానికి అర్ధగంట నుంచి గంట పడుతుంది. ఈ సమయంలో దర్శనానికి భక్తులను అనుమతి లేకపోవడంతో రద్దీ పెరుగుతోంది. బ్రహ్మోత్సవాల తర్వాత 11 గంటలకు ఆలయం తరపున అభిషేకం చేసి భక్తులకు అనుమతిస్తాం. అంతరాలయంలోకి ఉదయం 10-11, సాయంత్రం 3-4 మధ్య వీలు కల్పిస్తాం.

ప్రసాదాల తయారీకి కమిటీ..

స్వామివారి ప్రసాదాల నాణ్యత పెంచేందుకు పాలకమండలి సభ్యులు, అధికారులతో కమిటీ వేస్తున్నాం. వారి నివేదికల ఆధారంగా నాణ్యత పెంచుతాం. భక్తులు కోరినన్ని లడ్డూలు ఇస్తాం. ప్రస్తుతం రోజుకు 500 వడలు ఉంటున్నాయి. వీటి సంఖ్య 3 వేలకు పెంచుతాం.

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి కె.శ్యామల గారు B.A. @ వనజ & శ్రీ కె.హరికృష్ణ B.A., B.Ed., గారు
Superintendent, P.C.R. Govt. Jr. College, Chittoor
గత 39 సంవత్సరాలుగా విద్యాశాఖ నందు విశిష్ట సేవలందించి, అందరి మన్ననలు పొంది, మా భవిష్యత్తుకు బంగారు బాటలువేసి 31-08-2026న పదవీ విరమణ చేయుచున్న మా నాన్న శ్రీ కె. హరికృష్ణ గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు, శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ
పెద్దకుమారుడు: కె.ప్రదీప్‌రాజ్ B.Tech, Sr. Manager Canara Bank
పెద్ద కోడలు: కె.శ్రీలత B.Tech, Fashion Designer
చిన్నకుమారుడు: కె.పృథ్వీరాజ్ B.Tech,M.B.A Asst. Manager Bank of India
చిన్న కోడలు: ఎం.అనూష M.Pharmacy
మనుమళ్ళు, మనుమరాలు: కె. పరితోష్ రాజ్, కె.ఆద్విక్ రాజ్, కె. హన్సిక మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES WANTED

తిరుపతి పట్టణము నందు ప్రముఖ సెల్ టవర్స్ కంపెనీకి Swift Dizre Sedan వాహనము yearly కాంట్రాక్ట్ క్రింద కావలయును. ✆ 81217 81779, 98661 21779.

BUSINESS SERVICES

BUSINESS OFFER

FRANCHISEE OFFER in all Districts for International Tour Packages & 3★ Hotel Property Memberships. Con: 73868 88119.

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీ టీమ్ సంపాదన. ✆ 70132 03996.

హైవే హోటల్ గుడిపాల (మం)లో ఫ్రెష్ ఫ్రూట్ జ్యూస్ సెంటర్ నడుపుటకు లీజు ప్రాతిపదికన స్థలం లభించును. సెల్: 93984 57139.

ఎటువంటి పెట్టుబడి పెట్టకుండా మల్టీనేషనల్ కంపెనీలో 2-3 గం॥ పనిచేస్తూ మీ ఇంటి నుంచే ఆదాయం సంపాదించుకోవచ్చు. నారాయణ: 83319 58441.

కంప్యూటర్ జాబ్ వర్క్స్ నవలలు, గ్రంథాలు, థీసిస్ వర్క్స్, ప్రాజెక్ట్ వర్క్స్, ఆర్టికల్స్, గైడ్స్, రీడింగ్ బుక్స్, న్యూస్ మ్యాగజైన్స్, మల్టీకలర్ కవర్‌పేజెస్, బ్రోచర్స్, లోగోస్, పాంప్లెట్స్, కమర్షియల్ యాడ్స్ వంటి కంప్యూటర్ జాబ్ వర్క్స్ మీకు నచ్చిన డిజైన్ చేయగలము. 83090 73928, 94948 89525.

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్ని లోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 89619 20779.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మా ముద్దుల చిన్నారి
చి॥ తుషారా కు
పుట్టినరోజు శుభాకాంక్షలు
అమ్మ : జి.వనిత
నాన్న: జె.పవన్‌కుమార్
శ్రీకాళహస్తి

PERSONAL INTEREST COURSES

MUSICAL INSTRUMENTS

వర్మ మ్యూజికల్స్: వయొలిన్, వీణ, గిటార్, తబలా... మొదలగు అన్ని రకములైన సంగీత వాయిద్యములు అమ్మబడును. తిరుపతి. ✆ 91608 24181, 93936 28455.

REAL ESTATE

GENERAL

URGENT SALE Annex Building 2nd Floor, Sreenidhi Residency, Sivajyothi Nagar, 2 BHK, 1425 sft. Cont: 93456 83456.

FLAT FOR SALE

GENERAL

39 LAKHS FLAT for Sale. Postal Colony, Tirupati. East Facing, New Construction. ready to occupy. Cont: 91777 71755.

తిరుచానూరు రోడ్డులోని పద్మావతి పురం, గాలి ముద్దుకృష్ణమ నాయుడు స్ట్రీట్‌లో టెంపుల్‌వ్యూ రెసిడెన్సీలో Flat No: 102, 1600 Sqft ఉత్తర ముఖం, 3 BHK అమ్మబడును. ధర 51 లక్షలు. డా॥ నారాయణ రాజు: 90521 60690, వాచ్‌మెన్ రాజమ్మ: 63095 85533.

HOUSE FOR SALE

GENERAL

31.5 ANKANAS 2 BHK House Ground Floor only Tuda Approved APSRTC Bus Stand 0.5 KM, Opp Hotel Bliss. Cell 95331 67510.

నాయుడుపేట 50 అం॥ డాబా, 4 షాపులు గల స్థలము ఆర్టీసీ బస్టాండ్ పక్కన, శ్రీకాళహస్తి రోడ్డు నాయుడుపేట అమ్మబడును. పి.పుల్లయ్య ✆ 83330 18949.

తిరుపతి, క్రైం పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉత్తర ముఖం 20,000 బాడుగ గల అతి తక్కువ ధరకు ఇల్లు అమ్మబడును. Cont: ✆ 92471 52500.

LAND FOR SALE

GENERAL

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 98406 51404.

LAND FOR SALE
RAYALACHERUVU NEAR CK PALLI VILLAGE RAMACHANDRA PURAM MANDAL
4 ACRES LAND
Suitable for Agriculture and Farm Land. Water Facilities available.
Cell: 7207906072

శ్రీకాళహస్తి - పానగల్ రైల్వే స్టేషన్ ఆనుకుని 3 ఎకరాల స్థలం అమ్మకానికి కలదు. Cont: 99630 46149, 91775 83676.

PLOT FOR SALE

GENERAL

Cotton MILL Area, Plot West Face, 53X61= 89 Ankanas, 33 Feet Road with Approval, Upadhyaya Nagar, 11th Cross, Last Street, East Face 20X60= 34 Ankanas. Cont: 90142 26257.

TUDA aprvd 201.1 sq yrds, West facing Plot in Whitefield Venture, Thukivakam Village Renigunta Road, Tirupati. call 88863 84796.

Plot FOR Sale – Puttur NGO Colony లో 1800 Sft Residential Plot అమ్మకానికి కలదు. ధర: Rs.2,500/ Sft — Rs. 45 Lakhs. Contact: Bhaskar – 93467 79982.

తిరుపతి బస్టాండ్‌కి 1 KM రవీంద్రనగర్‌లో ఇండ్ల మధ్యలో N & W 33 ft రోడ్ కార్నర్, 27.5 అం॥ ప్లాట్, బోర్‌వెల్, పంపుసెట్, కరెంట్, UDS & 5 ft కాంపౌండ్ వాల్, బ్యాంక్ లోన్, LRS అప్రూవల్ ఉన్న ప్లాట్ అమ్మబడును. అం॥ 3 లక్షలు. ✆ 90004 77767.

చిత్తూరు కాణిపాకం రోడ్డు సంతపేట Govt హైస్కూల్ Opp మెయిన్ రోడ్‌కు సౌత్ ఫేస్ గల 1,320 Sq Ft కమర్షియల్ Sq Ft రూ. 5,250/- ప్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్ 94907 05060.

చిత్తూరు, NTR మున్సిపల్ బస్టాండ్ దగ్గర (కార్నర్, తూర్పు ముఖం) 50x70 చ॥ అ॥ ప్లాటు అమ్మకానికి కలదు. ✆ Dr A. జనార్దన్ నాయుడు, 97031 37009.

హైవేకి ఆనుకొని చంద్రగిరి దగ్గర మరియు IIT దగ్గర ఎర్రచందనం చెట్లతో ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు డైరెక్ట్ ఓనర్ ఫోన్: 95027 74175, 79959 92114.

తిరుపతి, గెస్ట్‌లైన్ హోటల్ దగ్గర సాయి విష్ణు-2, వెంకటరెడ్డికాలనీలో 33x55= 50 అం॥లు, 40 అడుగుల రోడ్డు, పడమర ముఖం, తుడా అప్రూవల్ కల్గిన ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 99083 24579.

LEASE/ RENT

GENERAL

తుమ్మలగుంట మెయిన్ రోడ్‌లో BVK Motla Towers లో 2500 Sq. Ft ను Commercial Purpose కోసం Rent కు ఇవ్వబడును. ✆ 94406 80818.

తిరుపతి రమాదేవి హాస్పిటల్‌కు ఎదురుగా కార్నర్ 4 అంతస్తుల 26x45 (32.5) అం॥ 4000 SFT లతో అన్ని సదుపాయాలు గల బిల్డింగ్ హాస్పిటల్స్/ ల్యాబ్‌లకు అద్దె/ లీజులకు ఇవ్వబడును. ✆ 97045 00005.

AGRICULTURE LANDS

GENERAL

Nindra Mandal Village, Chittor District (AP) 8 Acres Agriculture Land with 2 Bores & Wells. 95000 32333.

TO LET

తిరుపతి భవాని నగర్, KFC ఎదురు వీధి ఓం సుపథం హాస్పిటల్ ప్రక్కన గ్రౌండ్ ఫ్లోర్ హాస్పిటల్ / క్లినిక్ మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 98492 55026.

JOBS

We are Hiring Sales Executives & Showroom Counter/ Billing Executives. Qua: Any Degree, Exp: Min 2 Years in Automobile Industry, Work Location: Tirupati, Whatsapp no: 80080 94129.

WANTED ACCOUNTANT (Full Time) for Petrol Pump and Hotel with 3 years Tally Exp. (M/F) in Renigunta Road, TPT ✆ 93936 25836.

మా కంపెనీ నందు పనిచేయుటకు క్రింది వారు కావలెను. Accounts- 2 (Q: B.com.,) Marketing Executives- 4 (Q: Inter Pass/ Fail) Office Boy-1 (Q: 7th Class) ఆకర్షణీయమైన జీతం. LAASYA CHITS Pvt. Ltd., Flat No. 6-8-1191, NGOs Colony, Upstairs Federal Bank, TPT ✆ 97045 20027.

మా మెడికల్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఫ్లోర్ మేనేజర్స్, చెక్కర్స్, పిక్కర్స్, ఆఫీసు అసిస్టెంట్స్ (బాయ్స్) మరియు కంప్యూటర్ ఆపరేటర్లు షిఫ్టులవారిగా పనిచేయుటకు (ఉదయం 6 నుండి 2 వరకు, 2 నుండి రాత్రి 10 వరకు) అభ్యర్థులు వెంటనే కావలెను. ఇంగ్లీషు మీడియంలో చదివిన ఇంటర్, డిగ్రీ ఏదైననూ వారి అనుభవాన్ని బట్టి 14500 నుండి 25 వేల వరకు జీతం ఇవ్వబడును. పైన తెలిపిన పోస్టులన్నింటికీ పని సామర్థ్యం కలిగిన వ్యక్తులు వాక్ ఇన్ ఇంటర్వ్యూకి రావలెను. సెలెక్ట్ చేయబడిన వ్యక్తులు వెంటనే ఉద్యోగములో చేరవలెను. ఇట్లు శ్రీ వెంకటేశ్వర గెలాక్సీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ Pvt Ltd, Ex-కొండా కళ్యాణ మండపం, భూపాల్ హౌసింగ్ కాలనీ, కరకంబాడి రోడ్. 99497 60077, 0877 3507600.

ACCOUNTANT- 1 No (B.COM/ M.B.A) Purchase Executive- 1 No, (Any Degree) M/F, Exp: 0-3y|| Computer Proficiency Must Loc: Nagari. ✆ 73829 36829.

JP DENTAL, Doddapuram, Tirupathi BDS Full Time Doctor and ANM/ GNM/ Inter Assistants. ✆ 80099 45599.

WANTED HD Sales Officers for Eicher Commercial Vehicles Qual: Any Degree Con: 99894 89962 E mail: dsrinivasarao@hitechvecv.in

TEACHERS WANTED: English, Maths, Mother Teacher, Computer Teacher & PET. 90001 87159 Avilala, Tirupathi.

WANTED Mktg. Mgr. Executives & Telecaller for reputed Tourism & 3★ Hotel Membership Company. ✆ 73868 88119.

ప్రముఖ గ్యాస్ స్టౌవ్ చిమ్నీస్ షోరూం నందు పనిచేయుటకు అనుభవమున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. తిరుపతి. Contact: 99494 17341.

తిరుపతిలో ఇంటి పని వంట పని చేయుటకు 50 సంవత్సరాలు లోపు చదువుకున్న అమ్మాయి కావలెను. ✆ 98491 78263.

నంది పెస్ట్ కంట్రోల్ సర్వీస్-తిరుపతి నందు పనిచేయుటకు లేడీ ఆఫీస్ స్టాఫ్ కావలెను. Qul: ఇంటర్/ డిగ్రీ. కంప్యూటర్ అనుభవం కలవారు. సం॥ప్ర॥ 95055 55716.

తిరుపతి అర్బన్‌లో మా మెడికల్ ఏజెన్సీలో పని చేయుటకు డెలివరి /సేల్స్ మ్యాన్స్ కావలెను. 10/ ఇంటర్, ఫుల్ టైం, ఆకర్షణీయమైన జీతం. వివరాలకు 95530 74119/ 98480 27437.

పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం: 12,000 శ్రీ లక్ష్మీ శ్రీనివాస పెట్రోల్ బంక్, శ్రీకాళహస్తి రోడ్డు, సంప్ర: 80747 37577.

మేనేజర్ కావలెను స్థానికులు 3+ ఏళ్ల అనుభవం, సిస్టమ్ నాలెడ్జ్, తమిళం, హిందీ ప్రావీణ్యం తప్పనిసరి. Con: 86888 80433.

తిరుపతి శివజ్యోతినగర్‌లో ఇంటిలోనే ఉంటూ పనిచేయడానికి మహిళా పనిమనిషి కావలెను. జీతం, భోజనం, వసతి ఉంటుంది. ✆ 77098 91965.

హైవే హోటల్ శ్రీవల్లి భవన్, గుడిపాల మం॥లో పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్ cum సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & సప్లయర్స్ కావలెను. సెల్: 93984 57139.

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసిన వారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

తిరుపతిలో 3★ హోటల్ కొరకు Exp. మేనేజర్, ఫ్రంట్ ఆఫీస్ (M/F) టెలీకాలర్, అకౌంటెంట్, డ్రైవర్స్, వంట మనిషి, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 70752 56733.

తిరుపతిలో గ్యాస్ ఏజెన్సీలో పనిచేయుటకు డెలివరీ బాయ్స్, డ్రైవర్సు, లోడ్ చేయుటకు, సూపర్ వైజర్స్, గోడౌన్‌లో పనిచేయుటకు కావలెను. ✆ 90306 34635.

కొత్తగా ప్రారంభించు నర్సరీ, తిరుపతి, మంగళం నందు పనిచేయుటకు హార్టికల్చర్ చదివిన పర్సన్ కావలెను. నర్సరీ చూసుకునుటకు అనుభవంగల వాచ్‌మెన్ కావలెను. అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. 90638 71849.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 80967 70770/ 99856 01234.

ఉద్యోగ అవకాశాలు కనీస అర్హత 10th ఆపై. Age: 25 - 65Y జీ: 3,000 - 30,000 + ఇన్సెంటివ్స్, ఇన్సూరెన్స్, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. 95058 50438.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో గూడ్స్ వాహనం నడుపుటకు డ్రైవర్లు కావలెను. సంప్ర: 96767 82106.

HEALTH & CARE — ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్లు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

NEURO

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Strokes, ICU (24 Hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. 94944 03825.

సుధాకర్ న్యూరో క్యూర్
• పక్షవాతం, మూర్ఛ వ్యాధి
• తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
• నరములు, కండరముల జబ్బులు
• మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
• తల, కాళ్లు చేతులు వణుకుట
• మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/a2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/a3/a, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స ✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్ ✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్ ✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టీ ✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ ✿ వెంటిలేటర్ సదుపాయం ✿ 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & ఆడోలెసెంట్ కేర్ క్లినిక్ ✿ పిల్లలు లేనివారికి చికిత్స ✿ నార్మల్ డెలివరి & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ✿ ల్యాపరోస్కోపీ & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్ క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

DENTAL

మేఘన దంత వైద్యశాల
18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి.
అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో Dental Implants మరియు 10% రాయితీ ఇవ్వబడును.
TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ, APSRTC, యూనివర్సిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్
డా॥ ఎం.హేమాద్రి, MDS
0877-2248330 7893327036

DIAGNOSTIC

మోడల్ డయాగ్నోస్టిక్ సెంటర్: R&R కాలనీ, తిరుపతి. అన్నిరకాల మాస్టర్ హెల్త్ చెకప్స్, డయాబెటిక్ ప్యాకేజీస్, ECG, X- రే, అల్ట్రాసౌండ్, 2D ఇకో, బయాప్సీ. ✆ 96661 38962.

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుచున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీ వైద్యనిపుణులు
0877-2222606 7337556382

HAIR CARE

సూర్య స్కిన్ & హెయిర్ హాస్పిటల్, 208, కొటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

LAPROSCOPIC

డా॥ ఎస్.హరినాథరెడ్డి, M.S., ల్యాపరోస్కోపిక్ సర్జన్, డయాబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ Cont: హర్షిత హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 98491 84990.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనలను చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటీ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనదారులను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గణనాథుడి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాపకు జ్ఞాపిక అందిస్తున్న ఈవో రవీంద్రబాబు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, వరాల రమేష్, ఎస్సై నరసింహులు, చిత్తూరు న్యాయస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

3,600 క్వింటాళ్ల ఉలవ విత్తనాల కేటాయింపు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాకు ప్రభుత్వం రాయితీ ఉలవ విత్తనాలు 3,600 క్వింటాళ్లు కేటాయించినట్లు వ్యవసాయ శాఖ జేడీ మురళి తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం కారణంగా ఖరీఫ్ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందన్నారు. వేరుసెనగ సాధారణ సాగు 21 వేల హెక్టార్లు కాగా కేవలం 3,100 హెక్టార్లలో పరిమితమైందన్నారు. వేరుసెనగ సాగుకు నోచుకోని పొలాల్లో ప్రత్యామ్నాయంగా ఉలవలు, ఉద్దులు సాగు చేయాలన్నారు.

సెప్టెంబరు 1న ఉర్దూ సదస్సు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబరు 1న జాతీయ ఉర్దూ సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని ఉర్దూ గజల్ కవుల అంశంపై ఒక రోజు సదస్సు చేపడుతున్నామని శనివారం పేర్కొన్నారు. సదస్సులో దక్షిణ భారత దేశానికి చెందిన పలువురు ఉర్దూ ఆచార్యులు, పండితులు, కవులు, రచయితలు పాల్గొంటారు. వక్తలు ఉర్దూ సాహిత్యంపై తమ విలువైన అభిప్రాయాలను, పరిశోధనా పత్రాలను సమర్పిస్తారని, అనంతరం ఉర్దూ కవి సమ్మేళనం ఉంటుందని ప్రకటనలో వివరించారు.

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో...
సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!
ముదిరాజ్/ ముత్రాసి కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు ముదిరాజ్/ ముత్రాసి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'ముదిరాజ్/ ముత్రాసి' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 ఆగస్టు 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబరుకు పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

NOTE: ఈ శ్రావణ మాసంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ సమయంలో ■ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువమంది చూసుకునే అవకాశం) ■ అదనపు ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్స్ (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

విద్యుత్తు ఓవర్ లోడ్ సమస్యలకు చెక్

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో ఓవర్ లోడ్ సమస్యలకు చెక్ పెడుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు అధికమై విద్యుత్తు వినియోగం ఇటీవల కాలంలో భారీగా పెరిగింది. దీంతో పలు ఫీడర్ల పరిధిలో ఓవర్ లోడ్ సమస్యతలెత్తి సరఫరాలో అంతరాయాలు వస్తున్నాయి. సమస్యను అధిగమించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్తు శాఖ చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ మునిచంద్ర తెలియజేశారు. ప్రస్తుతం ఉపకేంద్రాల్లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన చోట్ల త్వరలో అమర్చేందుకు చర్యలు చేపడుతున్నారు. లో ఓల్టేజీ, సరఫరాలో అంతరాయాలు, అధిక లోడు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టినట్లు ఎస్ఈ తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank Syndicate Together we can

కుప్పం శాఖ, కుప్పం, చిత్తూరు జిల్లా

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని రూల్3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ **కెనరా బ్యాంకు, కుప్పం శాఖ వారి** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు నోటీసులో తెలిపిన మొత్తం **రూ.16,08,415.85/- (పదహారు లక్షల ఎనిమిది వేల నాలుగు వందల పదహైదు రూపాయల ఎనభై ఐదు తొంభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** సదరు నోటీసు అందుకున్న తేది నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత **శ్రీ డి.బాలసుబ్రమణ్యం (చనిపోయినారు) యొక్క వారసులు శ్రీ బి.భరత్‌కుమార్, శ్రీ ఎం.ప్రేమ మరియు శ్రీ బి.శరత్‌కుమార్** గారిని కోరుతూ **17.06.2026** వ తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **24.08.2026వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, హామీదారులకు, సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ వ్యవహారం జరుపరాదని, ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **కెనరా బ్యాంకు వారికి రూ. 16,08,415.85/- (పదహారు లక్షల ఎనిమిది వేల నాలుగు వందల పదహైదు రూపాయల ఎనభై ఐదు తొంభై పైసలు మాత్రమే)**మరియు దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవి చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

సెక్షన్ 13(8) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం ఇవ్వడమైనదని రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

దిగువ షెడ్యూలులో తెలిపిన ప్రస్తుతమున్న భూమిలో నిర్మించిన బిల్డింగ్ అన్ని ఈజ్‌మెంటరీ మరియు అనుబంధ హక్కులతో శ్రీ ఎం.ప్రేమ, శ్రీ బి.భరత్‌కుమార్ మరియు బి.శరత్ కుమార్ గార్లకు చెందినది.

ఎ-షెడ్యూలు:- చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం, కుప్పం గ్రామ పంచాయతీ బోర్డు ఏరియా, ప్రస్తుత కుప్పం మున్సిపాలిటీ ఏరియా -128, టౌన్ సర్వేనెం.146/1లో ని కమర్షియల్ ఏరియా లొకాలిటీ నెం.2 - నేతాజి రోడ్డు - 9వ వార్డు, 9వ బ్లాక్‌లోని పాత డి.నెం. 9-18 మరియు కొత్త డి.నెం.9-27/1, ఎస్.సి.నెం.157 గల ఇంటి ఆస్తి.

ఐటంనెం.1:- స్థలం విస్తీర్ణం : తూర్పు నుండి పడమర: 12.5అ. (3.81మీ.), ఉత్తరం నుండి దక్షిణం: 5.7అ. (1.70మీ.) వెరశి 69.79చ.అ. లేదా 7.75 చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.2:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-1కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 16.8అ.(5.08మీ.), ఉత్తరం నుండి దక్షిణం:18.5అ.(5.64మీ.) వెరశి 308.33 చ.అ. లేదా 34.25చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.3:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-2కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 5.75 అ.(1.75మీ.), ఉత్తరం నుండి దక్షిణం:4అ.(1.22మీ.) వెరశి 23.చ.అ. లేదా 2.55చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.4:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-3కు ఉత్తరం వైపు) : తూర్పు నుండి పడమర: 5.75 అ.(1.75మీ.), ఉత్తరం నుండి దక్షిణం:7అ.(2.13మీ.) వెరశి 40.25.చ.అ. లేదా 4.47చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.5:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-4కు ఉత్తరం వైపు) : తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 7అ.(2.13మీ.), ఉత్తరం వైపు :4.25అ.(1.30మీ.), ఉత్తరం నుండి దక్షిణం : తూర్పు వైపు 4.8అ.(1.42మీ.), పడమర వైపు 6.25అ.(1.91మీ.) వెరశి 30.68చ.అ. లేదా 3.40చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.6:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-4కు ఉత్తరం వైపు) : తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు:16అ.(4.88మీ.), ఉత్తరం వైపు :4.5అ.(1.52మీ.), ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 17.75అ.(5.41 మీ.), పడమర వైపు 22.5అ.(6.86మీ.) వెరశి 211.35 చ.అ. లేదా 23.47చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

మొత్తం స్థలం విస్తీర్ణం (ఐటంనెం.1 నుండి 6వరకు) 75.89చ.గ. మరియు ఇంటి నిర్మాణం విస్తీర్ణం 683.35చ.అ. హద్దులు: తూర్పు: నేతాజీరోడ్డు, పడమర: రైల్వే బి-క్లాస్ భూమి, ఉత్తరం: డి.సుబ్రమణ్యం షాపు రూఫ్ మరియు నబీజుల్లా యొక్క షాపు రూఫ్ దక్షిణం: డి.సుబ్రమణ్యం హక్కు విడుదల పత్రం (షెడ్యూలు-బిలో వున్న ఆస్తి) ద్వారా ఇచ్చిన టెర్రేస్ ఇల్లు.

బి-షెడ్యూలు:- చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం, కుప్పం గ్రామ పంచాయతీ బోర్డు ఏరియా, ప్రస్తుత కుప్పం మున్సిపాలిటీ ఏరియా -128, టౌన్ సర్వేనెం.146/1లో ని కమర్షియల్ ఏరియా లొకాలిటీ నెం.2 - నేతాజి రోడ్డు - 9వ వార్డు, 9వ బ్లాక్‌లోని పాత డి.నెం. 9-17 మరియు కొత్త డి.నెం.9-27, ఎస్.సి.నెం.157 గల ఇంటి ఆస్తి.

ఐటంనెం.1:- స్థలం విస్తీర్ణం : తూర్పు నుండి పడమర: 12.5అ. (3.81మీ.), ఉత్తరం నుండి దక్షిణం: 12.5అ. (3.81మీ.) వెరశి 156.25చ.అ. లేదా 17.36చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.2:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-1కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 16అ.(4.88మీ.), ఉత్తరం నుండి దక్షిణం:10.5అ.(3.20మీ.) వెరశి 168 చ.అ. లేదా 18.66చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.3:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-2కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 5.75అ.(1.75మీ.), ఉత్తరం నుండి దక్షిణం:8.10అ.(2.49మీ.)వెరశి 50.79 చ.అ. లేదా 5.64చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.4:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-3కు దక్షిణం వైపు) : తూర్పు నుండి పడమర: 6 అ.(1.83మీ.), ఉత్తరం నుండి దక్షిణం:5.25అ.(1.60మీ.) వెరశి 31.5.చ.అ. లేదా 3.5చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.5:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-4కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 13.75అ.(4.19మీ.), ఉత్తరం నుండి దక్షిణం:17.5అ.(5.26మీ.), వెరశి 237.18 చ.అ. లేదా 26.35 చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

మొత్తం స్థలం విస్తీర్ణం (ఐటంనెం.1 నుండి 5వరకు) 71.51చ.గ. మరియు ఇంటి నిర్మాణం విస్తీర్ణం 643.72చ.అ. హద్దులు: తూర్పు: నేతాజీరోడ్డు, పడమర: రైల్వే బీ-క్లాస్ భూమి, ఉత్తరం: డి.సుబ్రమణ్యంచే గావించబడిన గిఫ్ట్‌డీడ్‌లోని

స్థలం : తిరుపతి
తేది : 24.08.2026

సం॥ అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank Syndicate Together we can

కుప్పం శాఖ, కుప్పం, చిత్తూరు జిల్లా

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని రూల్3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ **కెనరా బ్యాంకు, కుప్పం శాఖ వారి** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు నోటీసులో తెలిపిన మొత్తం **రూ.32,31,753.90/- (ముప్పై రెండు లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల యాభై మూడు రూపాయల తొంభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** సదరు నోటీసు అందుకున్న తేది నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత **మెస్సర్స్ ఫర్నీచర్ ట్రెండ్స్ యొక్క భాగస్వాములు శ్రీ బి.భరత్‌కుమార్ మరియు శ్రీ బి.శరత్‌కుమార్** గారిని కోరుతూ **17.06.2026** వ తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **24.08.2026వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు, హామీదారులకు, సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ వ్యవహారం జరుపరాదని, ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **కెనరా బ్యాంకు వారికి రూ. 32,31,753.90/- (ముప్పై రెండు లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల యాభై మూడు రూపాయల తొంభై పైసలు మాత్రమే)**మరియు దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవి చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

సెక్షన్ 13(8) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం ఇవ్వడమైనదని రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

దిగువ షెడ్యూలులో తెలిపిన ప్రస్తుతమున్న భూమిలో నిర్మించిన బిల్డింగ్ అన్ని ఈజ్‌మెంటరీ మరియు అనుబంధ హక్కులతో శ్రీ ఎం.ప్రేమ, శ్రీ బి.భరత్‌కుమార్ మరియు బి.శరత్ కుమార్ గార్లకు చెందినది.

ఎ-షెడ్యూలు:- చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం, కుప్పం గ్రామ పంచాయతీ బోర్డు ఏరియా, ప్రస్తుత కుప్పం మున్సిపాలిటీ ఏరియా -128, టౌన్ సర్వేనెం.146/1లో ని కమర్షియల్ ఏరియా లొకాలిటీ నెం.2 - నేతాజి రోడ్డు - 9వ వార్డు, 9వ బ్లాక్‌లోని పాత డి.నెం. 9-18 మరియు కొత్త డి.నెం.9-27/1, ఎస్.సి.నెం.157 గల ఇంటి ఆస్తి.

ఐటంనెం.1:- స్థలం విస్తీర్ణం : తూర్పు నుండి పడమర: 12.5అ. (3.81మీ.), ఉత్తరం నుండి దక్షిణం: 5.7అ. (1.70మీ.) వెరశి 69.79చ.అ. లేదా 7.75 చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.2:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-1కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 16.8అ.(5.08మీ.), ఉత్తరం నుండి దక్షిణం:18.5అ.(5.64మీ.) వెరశి 308.33 చ.అ. లేదా 34.25చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.3:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-2కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 5.75 అ.(1.75మీ.), ఉత్తరం నుండి దక్షిణం:4అ.(1.22మీ.) వెరశి 23.చ.అ. లేదా 2.55చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.4:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-3కు ఉత్తరం వైపు) : తూర్పు నుండి పడమర: 5.75 అ.(1.75మీ.), ఉత్తరం నుండి దక్షిణం:7అ.(2.13మీ.) వెరశి 40.25.చ.అ. లేదా 4.47చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.5:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-4కు ఉత్తరం వైపు) : తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు: 7అ.(2.13మీ.), ఉత్తరం వైపు :4.25అ.(1.30మీ.), ఉత్తరం నుండి దక్షిణం : తూర్పు వైపు 4.8అ.(1.42మీ.), పడమర వైపు 6.25అ.(1.91మీ.) వెరశి 30.68చ.అ. లేదా 3.40చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.6:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-4కు ఉత్తరం వైపు) : తూర్పు నుండి పడమర: దక్షిణం వైపు:16అ.(4.88మీ.), ఉత్తరం వైపు :4.5అ.(1.52మీ.), ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు 17.75అ.(5.41 మీ.), పడమర వైపు 22.5అ.(6.86మీ.) వెరశి 211.35 చ.అ. లేదా 23.47చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

మొత్తం స్థలం విస్తీర్ణం (ఐటంనెం.1 నుండి 6వరకు) 75.89చ.గ. మరియు ఇంటి నిర్మాణం విస్తీర్ణం 683.35చ.అ. హద్దులు: తూర్పు: నేతాజీరోడ్డు, పడమర: రైల్వే బి-క్లాస్ భూమి, ఉత్తరం: డి.సుబ్రమణ్యం షాపు రూఫ్ మరియు నబీజుల్లా యొక్క షాపు రూఫ్ దక్షిణం: డి.సుబ్రమణ్యం హక్కు విడుదల పత్రం (షెడ్యూలు-బిలో వున్న ఆస్తి) ద్వారా ఇచ్చిన టెర్రేస్ ఇల్లు.

బి-షెడ్యూలు:- చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం మండలం, కుప్పం గ్రామ పంచాయతీ బోర్డు ఏరియా, ప్రస్తుత కుప్పం మున్సిపాలిటీ ఏరియా -128, టౌన్ సర్వేనెం.146/1లో ని కమర్షియల్ ఏరియా లొకాలిటీ నెం.2 - నేతాజి రోడ్డు - 9వ వార్డు, 9వ బ్లాక్‌లోని పాత డి.నెం. 9-17 మరియు కొత్త డి.నెం.9-27, ఎస్.సి.నెం.157 గల ఇంటి ఆస్తి.

ఐటంనెం.1:- స్థలం విస్తీర్ణం : తూర్పు నుండి పడమర: 12.5అ. (3.81మీ.), ఉత్తరం నుండి దక్షిణం: 12.5అ. (3.81మీ.) వెరశి 156.25చ.అ. లేదా 17.36చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.2:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-1కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 16అ.(4.88మీ.), ఉత్తరం నుండి దక్షిణం:10.5అ.(3.20మీ.) వెరశి 168 చ.అ. లేదా 18.66చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.3:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-2కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 5.75అ.(1.75మీ.), ఉత్తరం నుండి దక్షిణం:8.10అ.(2.49మీ.)వెరశి 50.79 చ.అ. లేదా 5.64చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.4:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-3కు దక్షిణం వైపు) : తూర్పు నుండి పడమర: 6 అ.(1.83మీ.), ఉత్తరం నుండి దక్షిణం:5.25అ.(1.60మీ.) వెరశి 31.5.చ.అ. లేదా 3.5చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

ఐటంనెం.5:- స్థలం విస్తీర్ణం(ఐటంనెం.-4కు పడమరవైపు) : తూర్పు నుండి పడమర: 13.75అ.(4.19మీ.), ఉత్తరం నుండి దక్షిణం:17.5అ.(5.26మీ.), వెరశి 237.18 చ.అ. లేదా 26.35 చ.గ. ఇందులో అదే కొలతలతో నిర్మించిన మద్రాస్ టెర్రేస్ గల ఇల్లు.

మొత్తం స్థలం విస్తీర్ణం (ఐటంనెం.1 నుండి 5వరకు) 71.51చ.గ. మరియు ఇంటి నిర్మాణం విస్తీర్ణం 643.72చ.అ. హద్దులు: తూర్పు: నేతాజీరోడ్డు, పడమర: రైల్వే బి-క్లాస్ భూమి, ఉత్తరం: డి.సుబ్రమణ్యంచే గావించబడిన గిఫ్ట్‌డీడ్‌లోని ఆస్తి(షెడ్యూలు-ఎలోని ఆస్తి), దక్షిణం: డి.రాధ, రాజేశ్వరి మరియు ఎ.కుమారవేలు

స్థలం : తిరుపతి
తేది : 24.08.2026

సం॥ అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పుత్తలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

బ్రహ్మోత్సవాల బందోబస్తుపై సమీక్ష

వివరాలు పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటనారాయణ

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో సెప్టెంబరు 14 నుంచి అక్టోబరు 4 వరకు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి బందోబస్తుపై డీఎస్పీ వెంకటనారాయణ కాణిపాకం రాజాలో అధికారులు, సిబ్బందితో శనివారం సమీక్షించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రద్దీ దృష్ట్యా క్యూలైన్ల ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. ఎస్సై నరసింహులు పాల్గొన్నారు.

4న కాణిపాకంలో శ్రీకృష్ణాష్టమి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ గోశాలలో సెప్టెంబరు 4న ఉదయం 9-10 గంటల మధ్య శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఈవో పెంచల కిశోర్ తెలిపారు. గోపూజ నిర్వహిస్తామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొనాలని సూచించారు.

రూ.1.80 కోట్లతో తారు రోడ్డు పనులు

నగరి, న్యూస్‌టుడే: మండలంలోని బీరకుప్పం గ్రామానికి తారు రోడ్డు కోసం రూ.1.80 కోట్లు నిధులు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మంజూరు చేయించారు. తారురోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగును భావితరాలకు అందిద్దాం

కవుల వేషధారణలో బృందావన పాఠశాల విద్యార్థులు

ర్యాంకర్స్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కార్వేటినగరంలోని డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో..

పుత్తూరు ప్రధాన పాఠశాలలో..

శేషాచల ఉన్నత పాఠశాలలో..

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: తెలుగు భాషా దినోత్సవాన్ని చిత్తూరులోని పలు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. తెలుగు కవుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. పద్యాలు, పాటలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బృందావన పాఠశాలలో ఛైర్మన్ విజయభాస్కర్, కరస్పాండెంట్ శైలజకుమారి, డైరెక్టర్ ప్రియతేజ, ర్యాంకర్స్ పాఠశాలలో డైరెక్టర్ జయశ్రీ, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, విశ్రాంత ఎంఈవో రామ్మూర్తినాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ● **నగరి:** నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ [illegible] ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. ● **పుత్తూరు:** తెలుగుభాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి సేవలు ఎనలేనివని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి అన్నారు. కార్వేటినగరం జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రవి ఆలపించిన కీర్తనలు అలరించాయి. పుత్తూరు ప్రధాన, శేషాచల ఉన్నత పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ● **గుడిపాల:** అన్ని భాషల్లో తెలుగు తియ్యనైనది అని ఎంఈవో గణపతి అన్నారు. నరహరిపేట జడ్పీఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు దూర్వాసులు, తెలుగు పండితులు పద్మ, సరళ, శ్రీధర్, పీడీ రవి పాల్గొన్నారు. ● **వడమాలపేట:** తెలుగు భాషను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని హెచ్‌ఎం నరేష్ అన్నారు. ఎస్వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు అష్టావధానం, భువన విజయం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు రంగయ్య, నరసింహారెడ్డి, శోభామాలిని, అనురాధ పాల్గొన్నారు. ● **పాలసముద్రం:** తెలుగు భాష మనందరి ప్రాణమని హెచ్‌ఎం మీనాక్షి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష, అంతర్జాతీయ క్రీడ దినోత్సవాలను నిర్వహించారు. తెలుగు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. తెలుగు అధ్యాపకులు జనార్దన్, పీడీ అన్నపూరన్, దనరాజ్ పాల్గొన్నారు. ● **కార్వేటినగరం:** తెలుగు భాషపై మమకారం పెంచుకోవాలని హెచ్‌ఎంలు రవి, కోటేశ్వరరావు, చెంగల్రాజు అన్నారు. కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డీఎంపురం, కత్తెరపల్లి, ఆర్‌కేవీబీపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు.

గర్భిణికి అండగా సీఎంఆర్‌ఎఫ్

పుత్తూరు, న్యూస్‌టుడే: ఓ కుటుంబాన్ని సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఎల్‌ఓసీ ఇప్పించి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అండగా నిలిచారు. పుత్తూరులోని కల్యాణపురానికి చెందిన యతీషా, కార్వేటినగరానికి చెందిన బాలాజీ దంపతులు. ఆమె గర్భం దాల్చడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. అనారోగ్య సమస్యలతో నెలల నిండకుండా సిజేరియన్ చేయగా మగబిడ్డ జన్మించాడు. కానీ బిడ్డకు సమస్యలు రావడంతో పూర్తిస్థాయి చికిత్సకు రూ.12 లక్షలు అవుతుందని డాక్టర్లు చెప్పారు. బాధితులు ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను కలవగా.. ఆయన విజ్ఞప్తి మేరకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.4,01,563 ఆసుపత్రి యాజమాన్యానికి చెల్లించేందుకు ఎల్‌ఓసీ వచ్చింది. దీంతో బిడ్డకు ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

మేలుచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని తెదేపా మండలాధ్యక్షుడు రుద్రయ్యనాయుడు అన్నారు. శనివారం నాయకులతో కలిసి గుత్తావాండ్లఊరు పంచాయతీ కె.ఒడ్డిపల్లెలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఏఎంసీ డైరెక్టర్ ఎన్ఎస్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి రెడ్డెప్ప, నాయకులు హేమాద్రినాయుడు, చంద్రన్, బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పీడిస్తోంది.. వీడనంటోంది

☛ విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: పర్యావరణానికి పెను విఘాతంగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపడానికి నగరపాలక అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు నామమాత్రంగా ఉంటున్నాయి. గతంలో వివిధ రకాల కార్యక్రమాలను అమలు చేసి ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడానికి చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇవ్వలేదు.

కార్యాచరణ అమలు చేసినా..

చిత్తూరు నగరంలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువైంది. వ్యాపార సముదాయాలు, వస్త్ర, కిరాణా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి నామమాత్రంగా జరిమానా విధిస్తున్నారు. హోటళ్లు, తినుబండారాల విక్రయం, మాంసం దుకాణాల్లో విచ్చల విడిగా వినియోగిస్తున్నారు. నగరంలో రోజుకు 5 వేల పాలిథిన్ సంచులు వినియోగిస్తున్నట్లు అంచనా. వినియోగం తగ్గించేందుకు నగరపాలక అధికారులు గతంలో కార్యాచరణ అమలు చేశారు. కానీ చైతన్యం తీసుకురావడంలో చిత్తశుద్ధి లేక సమస్య పరిష్కారం కావడం లేదు.

చిత్తూరులో ఇంకుడు గుంతలో చేరిన ప్లాస్టిక్ వ్యర్థాలు

సలహాలకే పరిమితం..

రెండేళ్ల క్రితం నగరంలో పాలిథిన్ నిషేధానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పోలీసు, ఆరోగ్య, పౌర సరఫరాలు, ఆహార భద్రత తదితర శాఖలు, ఎన్జీవో, పాఠశాలలు, కళాశాలలు, రోటరీ, లయన్స్ క్లబ్, సీనియర్ సిటిజన్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశమై ప్లాస్టిక్ నిషేధానికి సలహాలు స్వీకరించారు. ప్లాస్టిక్ తయారీదారులు, వ్యాపారులు, డీలర్లతో చర్చించారు. విక్రయాలు, వినియోగంపై తనిఖీలు చేపట్టి జరిమానాలు విధించారు. ఇవన్నీ మొక్కుబడిగా సాగడంతో ప్రయోజనం లేకుండా పోయింది. తనిఖీలు నిర్వహించాల్సిన నగరపాలక పారిశుద్ధ్య విభాగం అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఇవీ వివరాలు.. ● **డివిజన్లు:** 50 ● **విలీన పంచాయతీలు:** 14 ● జనాభా: **సుమారు 2.02లక్షలు** ● రోజూ ఉత్పత్తయ్యే చెత్త: **50 టన్నులు** ● ప్లాస్టిక్ వ్యర్థాలు: **5 టన్నులు**

తనిఖీలు నిర్వహిస్తాం.

ప్లాస్టిక్ సంచుల నివారణ చర్యల్లో భాగంగా దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాం. చేతి సంచులను స్వాధీనం చేసుకొని జరిమానాలు విధిస్తున్నాం. అందరూ వస్త్ర సంచులు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి. - **అనిల్‌కుమార్, నగరపాలక ఆరోగ్యాధికారి**

బాధ్యతల స్వీకరణ

శ్రీకాంత్, ఎస్సై

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు ఎస్సైగా శ్రీకాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాసులు గుడుపల్లెకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గుడుపల్లెలో పనిచేసన శ్రీకాంత్ వచ్చారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేస్తామన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై సూచించారు.

పోటీ ప్రపంచంలో సాంకేతికత అవసరం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: పోటీ ప్రపంచంలో సాంకేతికత పరుగులు తీస్తున్న తరుణంలో విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని సీతమ్స్ కళాశాల సీఈ‌ఓ నాగేంద్రప్రసాద్ తెలిపారు. కళాశాలలో జరుగుతున్న ఇండక్షన్ కార్యక్రమాన్ని శనివారం ముగించారు. వ్యక్తిత్వ వికాసం, వ్యవస్థాపక ప్లేస్‌మెంట్ అవకాశాలు, కెరీర్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రేరణాత్మక ఉపన్యాసాలు, పారిశ్రామిక సందర్శన, ధ్యానం, యోగా, లింగ సున్నితత్వం తదితర అంశాలపై విద్యార్థులకు వక్తలు వివరించారు. ప్రిన్సిపల్ వెంకటాచలపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనుగొండరాయ ఆలయానికి రూ.2.5 కోట్లు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాపిరెడ్డిపల్లె పంచాయతీ పెద్దగుంటపల్లెలో నిర్మాణంలో ఉన్న కనుగొండరాయస్వామి ఆలయానికి ఎమ్మెల్యే థామస్ చొరవతో తితిదే రూ.2.5కోట్ల నిధులు కేటాయించింది. ఆలయ నిర్మాణం అసంపూర్తిగా ఉండటంపై ఇటీవల గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తితిదే అధికారులను కలవడంతో ప్రత్యేక నిధులు వచ్చాయి.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

బ్రాంచ్ ఆఫీస్: పుత్తూరు: డి.నెం.8-8-80ఎ, 1వ అంతస్తు, చల్లతమ్మ టవర్స్, ఎన్.సి.ఓ. కాలని ఎదురు, ఆరక్కోణం రోడ్డు, పుత్తూరు, తిరుపతి జిల్లా-517583. www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము **మరియు బ్రాంచ్ ఆఫీస్ పుత్తూరు నందు** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు)/ హామీదార్లు/దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పుత్తూరు** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

వారి యొక్క చివరగా తెలిసిన చిరునామాలకు పంపిన నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి. కాబట్టి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి ఈ విషయం తెలియజేయబడుతుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) **కె. మోహన్ రాజు, తండ్రి: కె. వెంకట రామ రాజు,** డి.నెం.5-128/ఎ, ఎన్.జి.ఓ.ఎస్ కాలనీ, పుత్తూరు, చిత్తూరు జిల్లా-517583.
2) కె. మంజు బార్గవి, భర్త: కె. మోహన్ రాజు, డి.నెం.4-6, నారాయణవనం రోడ్డు, పుత్తూరు, చిత్తూరు జిల్లా-517583.
3) కె.సురేష్, తండ్రి: కె. నరసింహులు, డి.నెం.5-150, ఎన్.జి.ఓ.ఎస్.కాలనీ, పుత్తూరు, చిత్తూరు జిల్లా-517583.

NPA తేది	07.10.2022
డిమాండ్ నోటీసు తేది	16.07.2026
లోను ఋణం మొత్తం	రూ.10,00,000/- (అక్షరాల పది లక్షల రూపాయలు మాత్రమే)
లోను అగ్రిమెంట్ నెం.	PUTTRTF1904280001
బకాయి మొత్తం	రూ.23,81,213/- (అక్షరాల ఇరవై మూడు లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల పదమూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్థి వివరములు: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, పుత్తూరు సబ్ జిల్లా, నారాయణవనం మండలం, నెం.33, నారాయణవనం గ్రూపు, కళ్యాణపురం గ్రామ అకౌంట్స్, సర్వే నెం.49/3 నందలి ఎ.3.06 సెంట్లు లేదా 1.238 హెక్టార్లు విస్తీర్ణం గల మెట్ట భూమిని ఇంటి ప్లాట్లుగా మార్చబడి, కె.వి.కె. నగర్ లేఅవుట్ పేరుతో పిలువబడే అందులో ప్లాట్ నెం.0జి కి సంబంధించి దీనికి **హద్దులు: తూర్పు:** 30అ॥ల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.44, **ఉత్తరం:** ప్లాట్ నెం. హెచ్, **దక్షిణం:** ప్లాట్ నెం. ఎఫ్. **పై హద్దుల మధ్య తూర్పు నుండి పడమరకు 40అ॥లు లేదా 12.192 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి 30 అ॥లు లేదా 9.144 మీటర్ల కొలతలు గల మొత్తం 1200 చ॥అ॥లు లేదా 133.33 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే.**

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ **13(13)** క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాతపూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది: **28-08-2026**
ప్రదేశం: పుత్తూరు.

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, గ్రామస్థులు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మత్తుపదార్థాల వినియోగంతో జీవితం నాశనం అవుతుందని సీఐ ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన ఈగల్ బృందాలతో కలిసి ఎస్ఎస్ కొండ, రెడ్డేపల్లెలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. డ్రగ్స్‌తో తాత్కాలిక ఆనందం లభించినా, ఆరోగ్యం పాడవుతుందన్నారు. మత్తు పదార్థాలు విక్రయించినా, రవాణా చేసినా కేసులు నమోదు చేస్తామన్నారు.

వసంత్‌కుమార్ కుటుంబానికి మంత్రి పరామర్శ

కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ వసంత్‌కుమార్ కుటుంబ సభ్యులను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, నాయకులతో కలిసి వసంత్‌కుమార్ తండ్రి, భార్య, పిల్లలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌చౌదరి, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, స్థానిక నాయకులు ఉన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు సమీపంలో నిర్మిస్తున్న తెదేపా జిల్లా కార్యాలయ భవనం పనులను పరిశీలించారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: వివిధ రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుడు కుదిరం బోస్‌పై నిర్మించిన చిత్రానికి సంబంధించి జరిగిన పోటీలో విజేతగా నిలిచిన శ్రీచైతన్య పాఠశాల నాలుగో తరగతి విద్యార్థి అభయ్‌రాజ్‌కు రూ.29 వేలు చెక్కును శనివారం అందజేశారు. ఐఎన్‌టీఎస్‌వో ఒలింపియాడ్ పోటీల్లో అదే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి హిమాన్షుకు ల్యాప్‌ట్యాప్‌ను అందజేశారు. ఎమ్మెల్యే జగన్మోహన్, పాఠశాల ఇన్‌ఛార్జి చక్రధర్, డీన్ ప్రతాప్ ఆచారి, ప్రిన్సిపల్ సాగరిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైకాపా నుంచి తెదేపాలో చేరిక

వడమాలపేట, న్యూస్‌టుడే: ఓబీఆర్‌కండ్రిగ పంచాయతీ వసంతనగర్‌కు చెందిన వైకాపా సీనియర్ నాయకుడు రమేష్‌రాజు తిరుపతిలో శనివారం ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రమేష్‌రాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే బానుప్రకాష్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.

బంధానికి రక్షణ కవచం రాఖీ

ఎస్సై రాజశేఖర్‌కు రాఖీ కడుతున్న ప్రధానోపాధ్యాయిని మీనాక్షి

పాలసముద్రం, న్యూస్‌టుడే: సోదరభావం, ప్రేమ, ఆత్మీయ అనుబంధం లాంటి విలువలను పెంపొందించేందుకు రాఖీ రక్షణ కవచమని ఎస్సై రాజశేఖర్, హెచ్‌ఎం మీనాక్షి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్‌ను ఆర్ఎస్ఎస్ నిర్వాహకులు చిన్నస్వామి, రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సై రాజశేఖర్‌కు హెచ్‌ఎం మీనాక్షి రాఖీ కట్టారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు

కల్లూరు, : బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఏలూరుకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వీరభద్రరావు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథంనాయుడు పేర్కొన్నారు. ఎల్లంకివారి పల్లె నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రూ.1.30లక్షలతో దాత వీరభద్రారావు, సతీమణి వెంకట సత్యధర్మావతి సరస్వతీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గత విద్యాసంవత్సరం పదో తరగతితో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తులసీరామ్, మండల తెదేపా నాయకులు కృష్ణమూర్తినాయుడు, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణపై విచారణ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: చప్పిడిపల్లె, కడపనత్తం, ధర్మపురి పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో శనివారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ఎంపీడీవో ఆనందబాబు విచారణ చేపట్టారు. అర్హులైన ఓటర్ల నుంచి పుట్టిన తేదీ, పేర్లలో అక్షరాల పొరపాటు, అన్ మ్యాపింగ్ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు సుబ్రహ్మణ్యం, కుమార్, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణపై విచారణ చేస్తున్న ఎంపీడీవో ఆనందబాబు

ఘనంగా క్రీడా దినోత్సవం

కుప్పం పట్టణం: పురపాలిక పరిధిలోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కేజీవీవీ బాలికల విద్యాలయంలో శనివారం క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 600 మంది విద్యార్థులు కలిసి హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ ఆకృతిలో నిలబడి ఆయనకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి, పీడీ గుణ, సవిత, విజయ, లయన్స్ క్లబ్ సలహాదారు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రస్తాన వేడుకలకు ఆహ్వానం

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రం ఇస్తున్న సభ్యులు

పలమనేరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎం.కోటూరులో సెప్టెంబరు 6న చేపట్టే విద్యా ప్రస్తాన(రూబీ జుబ్లీ) వేడుకలకు రావాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి ఆహ్వానం పలికారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించారు. పలమనేరు సూపర్‌బజార్ అధ్యక్షులు ఆర్వీబాలాజీ, తెదేపా నాయకులు జగదీష్‌నాయుడు, మోహన్, చంద్రశేఖర్ ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

రైతుల చూపు ప్రత్యామ్నాయ పంటల వైపు

మార్వాడ గ్రామం వద్ద వర్షాలులేక బీడుగా ఉన్న భూములు

☛ ఎల్‌నినో ప్రభావంతో తగ్గిన వేరుసెనగ సాగు

రాయితీ విత్తనాలకు ప్రతిపాదనలు

నియోజకవర్గంలో 4533 హెక్టార్లకు 1242 హెక్టార్లలో మాత్రమే వేరుశనగ సాగు చేశారు. మిగిలిన 3291 హెక్టార్లు బీడుగా మారింది. రాబోయే రోజుల్లో వర్షాలు కురిస్తే ఉలువలు, మినుములు(ఉద్దులు) సాగు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా 1163 క్వింటాళ్ల ఉలువ విత్తనాలు, 45 క్వింటాళ్ల మినుములు విత్తనాలను రైతులకు రాయితీతో పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు.

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయమే జీవనాధారంగా నమ్ముకున్న కుప్పం ప్రాంతం రైతన్నలు ఎల్‌నినో ప్రభావంతో పంటలను పండించుకోలేక తంటాలు పడుతున్నారు. కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా 4533 హెక్టార్లలో వేరుశనగ పంట సాగు చేయాల్సి ఉండగా ఈ ఏడాది కేవలం 1242 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వేరుశనగ సాగు పూర్తిగా తగ్గిపోయింది. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.

మండలం	సాధారణ సాగు	ప్రస్తుతం	ఉలవలు క్వింటాళ్లలో
కుప్పం	1,443	752	250
గుడుపల్లె	425	135	215
రామకుప్పం	1,148	50	288
శాంతిపురం	1,517	305	410

తీర్థం విద్యార్థులకు బంగారు పతకాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తిరుపతిలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీల్లో ఖోఖో అండర్-17 బాలికల విభాగంలో తీర్థం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి బంగారు పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి తెలిపారు. విద్యార్థులు ప్రత్యూష, యశ్వంతి జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో విజయం సాధించినట్లు చెప్పారు. బంగారు పతకం సాధించిన విద్యార్థులు, శిక్షణ కల్పించిన పీడీ అల్తాఫ్‌కు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థులు ప్రత్యూష, యశ్వంతి

జీవన శైలిలో మార్పుతోనే మధుమేహం నివారణ

కుప్పం, న్యూస్‌టుడే: మానవుడి జీవన శైలిలో మార్పుతోనే మధుమేహం నివారణ సాధ్యపడుతుందని పీఈఎస్ వైద్య కళాశాల ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్‌కే సుబ్రహ్మణ్యం, వైద్య నిపుణులు విక్రమ్, రేవతి పేర్కొన్నారు. శనివారం ఆస్పత్రిలో చక్కెర వ్యాధిగ్రస్తులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమలో వారు మాట్లాడుతూ ఉత్తమ ఆహార అలవాట్లు, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం అవశ్యకతను వివరించారు. వైద్యులతో పాటు మధుమేహం బాధితులతో డయాబెటీస్ సపోర్టు వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేసి పరస్పరం సలహాలు, సూచనలు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఆస్పత్రి నాణ్యతా విభాగం మేనేజరు డాక్టర్ సంగీత కామాక్షి, వైద్య నిపుణులు సరస్వతి, మీనా తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

డీలర్ల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలి

తహసీల్దార్ ప్రకాష్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న డీలర్ల సంఘం అధ్యక్షుడు చంద్ర తదితరులు

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిత్యావసర చౌకదుకాణం డీలర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు చంద్ర, ప్రధాన కార్యదర్శి శంకర్ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. ఈ మేరకు వారు శనివారం తహసీల్దార్ ప్రకాష్‌బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. బియ్యం బస్తాలకు క్యూఆర్ కోడ్ విధానం డీలర్లకు అదనపు పనిభారంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, వెంకటాచలం, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సంగనపల్లెలో క్రీడా దినోత్సవం

సంగనపల్లె(గుడుపల్లె), న్యూస్‌టుడే: మండల పరిధి సంగనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు వ్యాయామ ఉపాధ్యాయుడు వేణుగోపాల్ పర్యవేక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోకో, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి ఆటల, పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. స్థానిక పెద్దలు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుమియా, దిలీప్, సతీష్ పాల్గొన్నారు.

కుళ్లిన మాంసం విక్రయించారని జరిమానా

పలమనేరు: పట్టణంలోని హోటళ్లలో పాడైన మాంసం విక్రయిస్తున్నట్లు గుర్తించిన మున్సిపల్ అధికారులు దాడులు చేపట్టారు. శనివారం ఎంబీటీ రహదారిలో ఉన్న సుల్తాన్, మలాలిక్ హోటళ్లలో కుళ్లిన కోడి మాంసాన్ని గుర్తించి దానిని చెత్త బండిలో పడేసి వారికి జరిమానా విధించారు. ఇక్కడ ఫ్రిజ్‌లో దాచిన మాంసాన్ని రెండు, మూడు రోజులు తరువాత వండి విక్రయిస్తుంటారని తెలుసుకున్నారు. ఇది ప్రజల ఆరోగ్యానికి ప్రమాదమని భావించి వారికి రూ.5 వేలు చొప్పున జరిమానా విధించినట్లు మున్సిపల్ శానిటరీ అధికారి బాబురెడ్డినాయక్ తెలిపారు. భవిష్యత్తులో నిలువ చేసిన మాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కల్లూరులో తెదేపా నాయకుల సంబరాలు

కల్లూరు, న్యూస్‌టుడే: పుంగనూరు నియోజకవర్గ తెదేపా బాధ్యుడిగా మధుసూదన్‌నాయుడును నియమించడంతో కల్లూరు నాలుగురోడ్ల కూడలిలో శనివారం రాత్రి మండల తెదేపా నాయకులు పెద్దఎత్తున సంబరాలు జరుపుకొన్నారు. మిఠాయిలు పంచి టపాసులు కాల్చారు. నాయకులు వెంకట్రమణ, మోహన్‌దాస్, అబ్దుల్‌నజీర్, నూర్‌బాషా, మురళీనాయుడు, ఈ.ఎం.రత్నం, సర్దార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు-పులిచెర్ల మార్గంలోని గుట్టమీద ఎస్సీకాలనీ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెదేపా నాయకుడు పూలరమేష్ గాయపడ్డారు. కల్లూరు నుంచి పులిచెర్లకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా మినీ లారీ ఢీకొంది. చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు.

విద్యుత్తు ప్రమాదాల నివారణకు చర్యలు

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం రెస్కో పరిధిలో విద్యుత్తు ప్రమాదాల నివారణకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పాలకవర్గ ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ ఆదేశించారు. శనివారం మండల పరిధి తుమ్మిశి, కెనమాకులపల్లె, అబకలదొడ్డి పంచాయతీల్లో ఆయన సిబ్బందితో కలిసి పర్యటించారు. నివాసాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు నియంత్రికల వద్ద కంచె ఏర్పాటు చేయాలని సూచించారు. కాకర్లవంక వద్ద ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న నియంత్రికను వెంటనే తొలగించి మరోచోట ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. డైరెక్టర్లు చలపతి, అనసూయ, డీఈ హిమ్మత్‌సాగర్, ఏఈ మునిరత్నం, నాయకులు చంద్రశేఖర్, వెంకటేశు, రామప్ప, కేశవరాజు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
శాంతిపురం: 93918 30897

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని ఆజాద్ రోడ్డులో తాగునీటి సరఫరా నిమిత్తం ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయి ధ్వంసమై నీరు వృథాగా ప్రవహిస్తోంది.
- **మంజునాథ్, కుప్పం** ✦ కుళాయిని బాగుచేసి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.
- **శ్రీనివాసరావు, కమిషనర్, కుప్పం పురపాలిక**

తొలగిన మురుగు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ముత్యాచ్చారి పాళ్యం మొదటి సందులో మున్సిపల్ సిబ్బంది శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించారు. దోమల నివారణ చర్యలు చేపట్టారు. వీధిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని మేమున్నాం మీకు తోడుగా శీర్షికతో ఈనాడులో ప్రచురించిన సమస్యపై అధికారులు స్పందించారు.

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలో పీడీ చిరంజీవి

ఆటల్లో రాణిస్తే ఉజ్వల భవిత

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో చక్కగా రాణించాలని కడపనత్తం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాంచాల అన్నారు. పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులతో కలిసి పీడీ చిరంజీవి గ్రామ వీధుల్లో ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఈనెల 25న ప్రారంభమైన ద్రవిడియన్ త్రోబాల్ ఉమెన్ లీగ్ పోటీలు శనివారం ముగిశాయి. పోటీల్లో 8 జట్లు పాల్గొనగా పీజీ ఆర్ట్స్ విద్యార్థినులు ప్రథమస్థానం, ఎంబీఏ విద్యార్థినులు ద్వితీయ, బీఈడీ విద్యార్థినులు తృతీయ స్థానాల్లో గెలుపొందినట్లు పీఆర్వో హరికృష్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వీసీ ఆచార్య మల్లయ్య బహుమతులు అందించారు.

ద్రవిడియన్ త్రోబాల్ ఉమెన్ లీగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో వీసీ ఆచార్య మల్లయ్య తదితరులు

ప్రకృతి వ్యవసాయ విధానం శ్రేయస్కరం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ విధానం రైతులకు ఎంతో శ్రేయస్కరమని ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం శివశంకర్ అన్నారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులకు అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితుల్లో సేంద్రీయ ఎరువులను వినియోగించడంతో నేలలో తేమ శాతం ఎక్కువగా ఉంటుందన్నారు. మొక్కలు ఏపుగా పెరిగి నాణ్యమైన పంట దిగుబడిని వస్తుందని చెప్పారు. బయో రిసోర్స్ సెంటర్‌లో రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ విధానం పనిముట్లు, కషాయాలు, ద్రావణాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ గురుప్రసాద్, ఎఫ్ఎంటీ నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆరాధనోత్సవాలు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరాఘవేంద్ర స్వామి ఆలయంలో 355వ ఆరాధనోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాఘవేంద్ర స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పూర్వ ఆరాధన మధ్య ఆరాధన, ఉత్తర ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొనడానికి సమీపంలోని కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు హాజరయ్యారు. ఈనెల 31వ తేది ఉత్సవాల్లో చివరి రోజు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆలయాల్లో శ్రావణ శోభ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని ప్రముఖ ఆలయాల్లో శ్రావణ శనివారం సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కడపనత్తం శ్రీనలగుంద్రాయస్వామి, మురారిపల్లె శ్రీఓబులేశ్వర స్వామి, పట్నుపల్లె కల్యాణ వెంకటరమణ స్వామి, పెద్దపురం శ్రీవెంకటేశ్వరస్వామి, బైరెడ్డిపల్లె శ్రీశేషాద్రిస్వామి ఆలయాల్లో అర్చకులు అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారికి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు.

ప్రత్యేక అలంకరణలో నలగుంద్రాయస్వామి

వేడుకగా రాఘవేంద్రస్వామికి పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తీర్థం గ్రామంలో వెలసిన శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో శనివారం 355వ ఆరాధనోత్సవం వేడుకగా జరిగింది. ఉదయం అర్చకులు రమేష్ ఆచార్యులు స్వామివారికి నిర్మాల్యపూజ, శుద్ధిపుణ్యాహవాచనం, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు చేశారు. మహిళలు స్వామి వారి ప్రవచనాలు, కీర్తనలతో భజనలు చేశారు. శ్రీగురురాజా సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు.

తీర్థంలో ప్రత్యేక అలంకరణలో రాఘవేంద్రస్వామి

పాముల సంచారంతో భయం

గంగవరం : గంగవరం మండలం వి.రామాపురం ప్రాథమిక పాఠశాలలో పాముల సంచారం ఎక్కువగా ఉంటోంది. మూడు నెలలుగా పాఠశాల వంట గదిపై ఉన్న పైకప్పులో మూడు పాములు ఉన్నట్టు విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. పిల్లలు చేతులు శుభ్రం చేసుకోవడానికి అటువైపు ఉన్న కొళాయిల వద్దకు వెళ్లేందుకు భయపడుతున్నారని భయాందోళన చెందుతున్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాములతో పిల్లలను పాఠశాలకు పంపాలంటే భయపడాల్సి వస్తోందని వాపోయారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిలానిబాబును వివరణ కోరగా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పాముల బెడద లేకుండా చూస్తామని చెప్పారు.

బంగారు గొలుసు అపహరణ

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో చిత్తూరు వెళ్లే బస్సులో తన బ్రాస్ లేట్ పోయిందని బాధితుడు రూపేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం ఉదయం వి.కోట నుంచి చిత్తూరుకు ఆర్టీసీ బస్సులో వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు రూ.2 లక్షల విలువ చేసే బ్రాస్‌లేట్‌ను చోరీ చేశారని వాపోయాడు. తాను వి.కోట నుంచి బస్సులో నిలబడి వచ్చానని పలమనేరులో సీటు దొరికితే కూర్చున్నానని చెప్పాడు. ఆ సమయంలో చూస్తే చేతిలోని గొలుసు కనిపించలేదని పేర్కొన్నాడు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

ఆలయ ఆవరణలో అపరిశుభ్రత

గంగవరం న్యూస్‌టుడే: మండల పరిధి కీలపట్ల కోనేటి రాయ స్వామి దేవాలయంలో అపరిశుభ్రత నెలకొంది. ఆలయానికి వచ్చే భక్తులు పాదాలు శుభ్రం చేసుకునేందుకు కుళాయిలు ఏర్పాటు చేశారు. కానీ చెట్ల నుంచి రాలే ఆకులు నీరు వెళ్లే మార్గం వద్ద చేరడంతో నీరు నిలుస్తోంది. భక్తులు పాదాలు శుభ్రం చేసుకునే సమయంలో మురుగు నీటిలో నడవాల్సివస్తోంది. ఆలయ ఆవరణలో నిర్మించిన మురుగునీటి కాలువలు ఆకులతో నిండి దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి దేవాలయ ఆవరణలో శుభ్రం చేయాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

రామకుప్పం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని చిన్నగరిగేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసు కథనం మేరకు.. గ్రామానికి చెందిన రాజేష్(34) రెండు రోజులుగా ఇంట్లో ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రుణాలు.. మహిళలకు వరాలు

☛ ఆర్థికాభివృద్ధి బాటలో అతివలు

పెద్దపంజాణి, బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. భర్తల సంపాదనకు తోడుగా భార్యలు వివిధ రకాల రుణాలు తీసుకుని వాటితో ఆదాయం పొందుతూ కుటుంబ పోషణలో భర్తలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు.

వాటర్‌ప్లాంట్ నిర్వహణతో..

పెద్దపంజాణి మండలం బట్టందొడ్డి పంచాయతీ శ్రీరామాపురం గ్రామానికి చెందిన ఉష కన్యకాపరమేశ్వరి స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు. సంఘం ద్వారా పొదుపు, బ్యాంకు, స్త్రీ నిధి రుణాలు తీసుకుని ఆర్థికంగా ముందుకెళ్తున్నారు. భర్త స్థానికంగా సైకిల్ షాపు నిర్వహిస్తున్నాడు. భర్త సహకారంతో టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ ఆదాయం పొందుతోంది. వ్యాపారాన్ని విస్తరించి వాటర్ ప్లాంట్, పిండి మిషన్లు ఏర్పాటు చేసుకుని మరింత ఆదాయాన్ని పొందుతోంది. బ్యాంకు రుణాలు సక్రమంగా చెల్లిస్తూ సొంతింటి కలను సాకారం చేసుకుంది.

వాటర్‌ప్లాంట్ నిర్వహిస్తున్న ఉష

సరకుల రవాణాతో అదనపు ఆదాయం

పెద్దపంజాణి మండలం చలమంగళం పంచాయతీ కొత్తముద్దేపల్లెకు చెందిన సరస్వతి సాయిచిత్ర స్వయం సహాయక సంఘం సభ్యురాలు. పొదుపు సంఘం, బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలతో భర్తకు టాటా ఏస్ సరకుల రవాణా వాహనాన్ని కొనుగోలు చేసింది. మార్కెట్‌కు నిత్యం సరకులు రవాణా చేస్తూ వచ్చే ఆదాయంతో తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తోంది. భర్తకు తోడుగా పంటలు సాగుచేసి ఆదాయాన్ని పొందుతూ కుటుంబ పోషణలో తాను భాగస్వామి అవుతోంది.

కూరగాయల విక్రయంతో లాభాలు

బైరెడ్డిపల్లె మండలం గౌనితిమ్మేపల్లె గ్రామానికి చెందిన శిల్ప మహాలక్ష్మి స్వయం సహాయక సభ్యురాలు. మండల కేంద్రంలో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తోంది. భర్త ఆటో నడిపితే వచ్చే ఆదాయం పిల్లల చదువులు, కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో రోజూ ఆదాయాన్ని ఇచ్చే వ్యాపారంపై దృష్టి సారించింది. కూరగాయల వ్యాపారానికి అవసరమైన పెట్టుబడులకు బ్యాంకు, పొదుపు రుణాలు తీసుకుని వ్యాపారం సాగిస్తోంది. వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయంతో రుణాలు చెల్లిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తోంది.

పర్యవేక్షణ లేక ప్రమాదాలు

మండలంలోని గంగవరం ఫ్లైఓవర్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాదంగా మారింది. వాహనదారులు ఎక్కువగా ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. రాత్రి సమయంలో గోతులు కనబడక ప్రమాదాలు బారిన పడుతున్నారు. వర్షాలు పడితే నీటి కుంటలను తలపిస్తున్నాయి. అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలకు మరమ్మతు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గంగవరం**

కూలితేనే పట్టించుకుంటారా

పట్టణం ప్రధాన రహదారిలోని బాలికోన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న స్లాబు ధ్వంసమై కూలేందుకు సిద్ధంగా ఉంది. స్లాబు ఎప్పుడు కూలుతుందోనని నారాయణస్వామి వీధి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు స్లాబు కూలితే ప్రమాదం తప్పదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

(c) eenadu

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ప్రాక్టీస్ బిట్స్

ఇండియన్ ఎకానమీ

1. ప్రపంచ బ్యాంక్ గ్రూప్ వ్యాపారం చేసే సౌలభ్య సూచికలో కిందివాటిలో లేని పరామితిని గుర్తించండి.
   1) విద్యుత్తు పొందడం
   2) పన్నులు చెల్లించడం
   3) శాంతిభద్రతల నిర్వహణ
   4) ఒప్పందాలను అమలు చేయడం
2. 2021లో నిలిపివేసిన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్'ను ఏ సంస్థ ప్రచురిస్తుంది?
   1) ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ)
   2) అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)
   3) ప్రపంచ వాణిజ్య సంస్థ
   4) ప్రపంచ బ్యాంక్
3. వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బీఏఆర్‌పీ) 2020 నివేదిక ప్రకారం అగ్రశ్రేణి ప్రతిభ సాధించిన జాబితాలో ఏ రాష్ట్రం లేదు?
   1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
   3) ఉత్తర్‌ప్రదేశ్ 4) తెలంగాణ
4. గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టం రిపోర్ట్ 2022 ప్రకారం ఉత్తమ ప్రతిభ చూపి ఆసియాలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం?
   1) దిల్లీ 2) కేరళ
   3) గుజరాత్ 4) పంజాబ్
5. ప్రతిష్ఠాత్మక 'ద ఎకానమిక్ టైమ్స్ సంస్థ' 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారం పొందినవారు?
   1) రేవంత్ రెడ్డి
   2) నారా చంద్రబాబు నాయుడు
   3) సతీశన్ 4) ఎవరూకాదు

సమాధానాలు
1-3, 2-4, 3-3, 4-2, 5-2.

దరఖాస్తు చేశారా?
☛ ఐఓసీఎల్‌లో 470 ఎగ్జిక్యూటివ్ పోస్టులు
చివరి తేదీ: 03.09.2026
☛ ఇస్రో-లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్‌లో ఖాళీలు
చివరి తేదీ: 04.09.2026

ప్రాచీన భారతదేశ చరిత్ర రచన - శాసనాల ప్రాముఖ్యత

రాతి పలకలపై నాటి వైభవం!

కాలాన్ని జయించి రాళ్లు, రాతి స్తంభాలు, లోహ పలకలపై పదిలంగా నిలిచిన ప్రాచీన శాసనాలు భారతీయ చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యాలు. ఆధునిక కాలంలో జేమ్స్ ప్రిన్సెప్ అశోకుడి లిపుల రహస్యాన్ని ఛేదించడంతో, శతాబ్దాలుగా మరుగున పడి ఉన్న ప్రాచీన భారతదేశ వైభవం మళ్లీ వెలుగులోకి వచ్చింది. అశోకుడి శాంతి-ధర్మ సందేశాలు, శాతవాహనుల శౌర్యప్రతాపాలు, ఖారవేలుడి విజయాలు, సముద్రగుప్తుడి సామ్రాజ్య విస్తరణ, రెండో పులకేశి రణ కౌశలం సహా ఎన్నో నాటి రాజకీయ, సామాజిక, మత సంస్కృతుల విశేషాలను కథలు కథలుగా వినిపిస్తూ, గతాన్ని నేటికీ సజీవంగా కళ్ల ముందు నిలిపే కాల యంత్రాలే శాసనాలు. సాహిత్య ఆధారాలకు ప్రామాణికతను అందిస్తూ, కచ్చితమైన కాలక్రమాన్ని నిర్ధారించడంలో చరిత్రకారులకు అవి దిక్సూచిగా నిలిచాయి. ప్రాచీన భారతదేశ చరిత్రను అధ్యయనం చేయడంలో కీలకమైన ఆ శిలాశాసనాల ప్రాముఖ్యతను పోటీ పరీక్షార్థులు అర్థం చేసుకోవాలి. ప్రతి శాసనాన్ని వేయించిన రాజు, దాని భాష-లిపి, శాసనకర్త వివరాలను గుర్తుంచుకోవాలి.

దిల్లీలోని అశోకుడి స్తంభ శాసనం

సాధారణంగా బండరాళ్లు, రాతి స్తంభాలు లేదా లోహ పలకల మీద చెక్కిన పురాతన లిపిని 'శాసనాలు' అంటారు. వీటిని 'శిలాశాసనాలు' లేదా 'శాసనాజ్ఞలు' అని పిలుస్తారు. భారతదేశంలో లభించిన వాటిలో చదవగలిగిన అత్యంత పురాతనమైన శాసనాలు మౌర్య చక్రవర్తి అశోకుడు వేయించినవే. ఆధునిక భారతదేశంలో ఈ శాసనాలపై శాస్త్రీయ పరిశోధనలు ఆంగ్లేయుల పాలన కాలంలోనే ప్రారంభమయ్యాయి. క్రీ.శ.1764లో జరిగిన బక్సర్ యుద్ధం తదనంతర పరిణామాల వల్ల ఇంగ్లిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి బెంగాల్ ప్రాంతంపై రాజకీయ, ఆర్థిక అధికారాలు (దివానీ హక్కులు) లభించాయి. ఆ సమయంలో ఇక్కడి ప్రజలను సమర్థంగా పరిపాలించడానికి వారి సంప్రదాయాలు, ఆచారాలు, న్యాయ శాస్త్రాలను అర్థం చేసుకోవడం కంపెనీకి తప్పనిసరైంది. ఈ క్రమంలోనే కొంతమంది బ్రిటిష్ అధికారులు ప్రాచీన భారతీయ చరిత్ర, సంస్కృతిపై ఆసక్తి పెంచుకుని పరిశోధనలు ప్రారంభించారు. ఈ ప్రక్రియలో భాగంగా, ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారి, ఆసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌కు చెందిన జేమ్స్ ప్రిన్సెప్, క్రీ.శ. 1837లో పురాతన బ్రాహ్మీ, ఖరోష్ఠి లిపుల రహస్యాన్ని ఛేదించాడు. దీని ద్వారా మౌర్య చక్రవర్తి అశోకుడు వేయించిన గొప్ప శాసనాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి నుంచి బ్రిటిష్ ఇండియాలో దేశవ్యాప్తంగా శాసనాలపై విస్తృతమైన పరిశోధనలు జరిగి, భారత చరిత్రను పునర్నిర్మించడానికి ఉపయోగపడే ఎన్నో వేల ప్రాచీన శాసనాలు వెలుగు చూశాయి. ప్రాచీన భారతదేశ చరిత్రను పునర్నిర్మించడంలో సాహిత్య ఆధారాలతో పాటు పురావస్తు ఆధారాలైన శాసనాలు, నాణేలు, ప్రాచీన కట్టడాలు అత్యంత ప్రామాణికమైనవి. సాహిత్యంలోని అంశాలను సరిచూసుకోవడానికి, సంఘటనలు జరిగిన కచ్చితమైన కాలాన్ని గుర్తించడానికి, రాజవంశాల కాలక్రమాన్ని అమర్చడానికి శాసనాలు ఎంతగానో దోహదపడ్డాయి. అంతేకాకుండా, ఆనాటి రాజకీయ పరిస్థితులు, ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, ఆచార వ్యవహారాలను అర్థం చేసుకోవడానికి ఇవి నమ్మకమైన ప్రాథమిక ఆధారాలుగా నిలిచి, చరిత్ర రచనలో కీలక పాత్ర పోషించాయి.

జేమ్స్ ప్రిన్సెప్

జనరల్ స్టడీస్
భారతదేశ చరిత్ర

అశోకుడి శాసనాలు

మౌర్య వంశ చక్రవర్తి అశోకుడి శాసనాలను మొదటిసారిగా 1837లో పరిశోధించి, వాటి లిపిని విశ్లేషించి అర్థాన్ని వివరించిన ఘనత ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారి జేమ్స్ ప్రిన్సెప్‌నకు దక్కుతుంది. ఈ చరిత్రాత్మక ఆవిష్కరణ వల్లే మౌర్య సామ్రాజ్య వైభవం, అశోకుడి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలిశాయి. భారత ఉపఖండమంతటా విస్తరించి ఉన్న అశోకుడి శాసనాలను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరిస్తారు.

బృహత్ శిలా శాసనాలు: పెద్ద బండరాళ్లపై చెక్కిన 14 ప్రధాన ప్రకటనలు. ఇవి సామ్రాజ్య నైతికత, మత సహనం, ధర్మ ప్రచారం గురించి వివరిస్తాయి. 13వ బృహత్ శిలా శాసనం మౌర్య సామ్రాజ్యచరిత్రలోనే ముఖ్యమైన చారిత్రక ఆధారం. ఇది వినాశకరమైన కళింగ యుద్ధం (క్రీ.పూ. 261) బీభత్సాన్ని, యుద్ధం వల్ల జరిగిన ప్రాణ నష్టాన్ని చూసి అశోకుడు తీవ్రంగా పశ్చాత్తాప పడిన తీరును వివరిస్తుంది. ఈ శాసనం ద్వారానే ఆయన యుద్ధ విజయాల (భేరీఘోష) కంటే ధర్మ విజయమే (ధర్మఘోష) గొప్పదని గ్రహించినట్లు వెల్లడించారు. **ఉదా:** 1) గిర్నార్, ధౌలీ

13వ బృహత్ శిలా శాసనం

లఘు శిలాశాసనాలు: అశోకుడి వ్యక్తిగత జీవితం, బౌద్ధమతం పట్ల ఆయనకు ఉన్న అనుబంధాన్ని తెలిపే చిన్న శిలాశాసనాలు. **ఉదా:** మస్కి, సిద్ధాపుర్.

స్తంభ శాసనాలు: నునుపుగా చెక్కిన రాతి స్తంభాలపైన లిఖించిన (చెక్కిన) శాసనాలు. అశోకుడి పరిపాలనాసూత్రాలు, ధమ్మనియమాల ప్రచారానికి ఈ స్తంభాలు ఉపయోగపడ్డాయి. **ఉదా:** రుమిండై.

భాష-లిపి: అశోకుడి శాసనాలు అత్యధికంగా ప్రాకృతంలో, ప్రజలకు అర్థమయ్యే బ్రాహ్మీలిపిలో ఉన్నాయి. సామ్రాజ్యానికి వాయవ్యంలో (ప్రస్తుత పాకిస్థాన్) ఉన్న సహాబాజ్‌గఢి, మాన్‌సేహ్రా శాసనాలు కుడి నుంచి ఎడమకు రాసే ఖరోష్ఠి లిపిలో ఉన్నాయి.

శాసనాల ముఖ్య ఉద్దేశం: ఈ శాసనాలు ప్రధానంగా అశోకుడి 'ధమ్మ'(ధర్మం), యుద్ధ రహిత నైతికపాలన, అహింస, జీవకారుణ్యం, మతసామరస్యం, ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న చర్యలను ప్రతిబింబిస్తాయి.

శాతవాహన శాసనాలు

నాగనిక నానాఘాట్ శాసనం: శాతవాహన చక్రవర్తి మొదటి శాతకర్ణి భార్య దేవి నాగనిక (నాయనిక) మహారాష్ట్రలోని పుణె సమీపంలో ఉన్న నానాఘాట్ గుహల్లో వేసిన శాసనం ప్రాకృత, బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి. మొదటి శాతకర్ణి సైనిక విజయాలు, అతడి శౌర్యపరాక్రమాలతోపాటు, అశ్వమేధ, రాజసూయ లాంటి అనేక వైదిక యాగాలను ఈ శాసనం వివరంగా తెలియజేస్తుంది. శాసన ప్రారంభంలోనే సంకర్షణుడు (బలరాముడు), వాసుదేవుడు (కృష్ణుడు) తదితర దైవాలను స్తుతించడం ద్వారా నాటి శాతవాహన సమాజంలో భాగవత (వైష్ణవ) మత ప్రాచుర్యం స్పష్టమవుతోంది. మొత్తంగా, శాతవాహనుల రాజకీయ, ఆర్థిక, సామాజిక, మతపరమైన చరిత్రను ప్రామాణికంగా తెలుసుకోవడానికి ఈ శాసనం ఉపయోగపడింది.

గౌతమీ బాలశ్రీ నాసిక్ గుహల శాసనం (నాసిక్ ప్రశస్తి): శాతవాహన రాజుల్లో అత్యంత ప్రసిద్ధుడు 23వ రాజు గౌతమీపుత్ర శాతకర్ణి. ఆయన మరణానంతరం తల్లి గౌతమీ బాలశ్రీ ఈ నాసిక్ ప్రశస్తి శాసనాన్ని వేయించారు. గౌతమీపుత్ర శాతకర్ణి కుమారుడైన వాశిష్ఠీపుత్ర పులుమావి కాలంలో ఈ శాసనాన్ని చెక్కారు. ఇది గౌతమీపుత్ర శాతకర్ణి సైనిక విజయాలు, సాహసాలు, సామ్రాజ్య విస్తరణ గురించి విలువైన సమాచారాన్ని అందిస్తుంది. ఇందులో ఆయనకు ఉన్న ఏకబ్రాహ్మణ, త్రిసముద్ర తోయ పీతవాహన (మూడు సముద్రాల నీరు తాగిన గుర్రాలు గలవాడు) ఆగమనిలయ లాంటి విశేష బిరుదుల ప్రస్తావన ఉంది. పోయిన వైభవాన్ని శాతవాహనులకు తిరిగి తెచ్చిన రాజుగా గౌతమీపుత్ర శాతకర్ణిని ఈ శాసనం ఘనంగా కీర్తిస్తుంది.

ఇతర శాసనాలు

హాతిగుంఫా

హాతిగుంఫా శాసనం: దీనిని కళింగ రాజు ఖారవేలుడు చెక్కించాడు. ఇది ఒడిశాలోని భువనేశ్వర్ సమీపంలో ఉన్న ఉదయగిరి కొండలపై గుహలో ఉంది. క్రీ.పూ.2వ లేదా 1వ శతాబ్దానికి చెందిన ఈ శాసనం ప్రాకృత భాషలో, పురాతన బ్రాహ్మీ లిపిలో ఉంది. ఖారవేలుడి బాల్యం, విద్యాభ్యాసం, సైనిక విజయాలను వివరిస్తుంది. నాటి చరిత్రకు ఏకైక ప్రధాన ఆధారంగా నిలుస్తోంది.

జునాగఢ్ రాతి శాసనం: క్రీ.శ.2వ శతాబ్దపు మధ్యలో రుద్రదమనుడు వేసిన జునాగఢ్ రాతిశాసనం తొలి స్వచ్ఛమైన సంస్కృత శాసనం.

ప్రయాగ ప్రశస్తి (అలహాబాద్ స్తంభ శాసనం): దీనిని సముద్రగుప్తుడి ఆస్థాన కవి, మంత్రి హరిసేనుడు సంస్కృత భాషలో రచించాడు. సముద్రగుప్తుడి సైనిక విజయాలు, రాజకీయ వ్యూహాలు, వ్యక్తిత్వాన్ని ఇతర వివరాలను అందించింది.

ఐహోల్ శాసనం: కర్ణాటక రాష్ట్రం బాగల్‌కోట్ జిల్లాలోని ఐహోల్ వద్ద ఉన్న మేగుటి జైన ఆలయ తూర్పు గోడపై ఈ 'ఐహోల్ శాసనం' ఉంది. బాదామి చాళుక్య వంశానికి చెందిన గొప్ప పాలకుడు రెండో పులకేశి ఆస్థాన కవి, జైన పండితుడైన రవికీర్తి దీనిని క్రీ.శ. 634-635 (శక సంవత్సరం 556) ప్రాంతంలో రచించారు. పాత కన్నడ లిపిలో ఉంది. ఇది బాదామి చాళుక్యుల వంశావళిని, రెండో పులకేశి విజయాలను, ఉత్తర భారత చక్రవర్తి హర్షవర్ధనుడిని నర్మదా నదీ తీరంలో ఓడించిన చారిత్రక విజయాన్ని వివరిస్తుంది.

రచయిత: వి.వి.ఎస్.రామావతారం

Trigonometry

Multiple Choice Questions

Chapter Overview

This chapter introduces the structural relationships between the acute angles and sides of a right-angled triangle. Students are expected to master.

1) **Trigonometric Ratios:** Defining $\sin\theta$, $\cos\theta$, $\tan\theta$, $\cot\theta$, $\sec\theta$, and $\mathrm{cosec}\,\theta$ as side-length ratios.
2) **Standard Values:** Memorizing and evaluating exact values at 0°, 30°, 45°, 60° and 90°.
3) **Primary Identity:** Utilizing the primary identity $\sin^2\theta + \cos^2\theta = 1$ and its direct modifications ($\sin^2\theta = 1 - \cos^2\theta$).

TARGET-2027 10th Class SPECIAL Mathematics

1. In a right-angled triangle ABC, right-angled at B, if $\tan A = \frac{4}{3}$, then the value of sin A is
   A) $\frac{3}{5}$ B) $\frac{4}{5}$ C) $\frac{5}{4}$ D) $\frac{5}{3}$
2. If $\cos\theta = \frac{4}{5}$ for an acute angle θ, then the value of $\tan\theta$ is
   A) $\frac{3}{5}$ B) $\frac{3}{4}$ C) $\frac{4}{3}$ D) $\frac{5}{3}$
3. Evaluate the value of the expression $\frac{1 - \tan^2 45^\circ}{1 + \tan^2 45^\circ}$
   A) 1 B) 0 C) $\frac{1}{2}$ D) Undefined
4. If $\sin\theta = \frac{a}{b}$, then $\cos\theta$ is equal to
   A) $\frac{b}{a}$ B) $\frac{b}{\sqrt{b^2 - a^2}}$ C) $\frac{\sqrt{b^2 - a^2}}{b}$ D) $\frac{a}{\sqrt{b^2 - a^2}}$
5. The maximum value of $\frac{1}{\mathrm{cosec}\,\theta}$ for any acute angle θ is
   A) 0 B) 12 C) 1 D) Undefined
6. If θ is an acute angle such that $\sin\theta = \cos\theta$, then what is the value of $2\tan^2\theta + \sin^2\theta - 1$?
   A) 1 B) $\frac{3}{2}$ C) $\frac{1}{2}$ D) 2

For more Concepts

Answers: 1-B; 2-B; 3-B; 4-C; 5-C; 6-B.

Writer: T.S.V.S. Suryanarayana murthy

ఘనంగా భాషోత్సవం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలోని సామగుట్టపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా కార్యక్రమం చేపట్టినట్లు హెచ్‌ఎం మంజునాథ్‌గుప్త అన్నారు. తెలుగు కవుల చిత్రపటాలు చూపుతూ చిన్నారులు ఉత్సాహంగా గడిపారు.

రూ.3 కోట్లతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధి

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: క్రీడల్లో పతకాలు సాధించిన వారికి రాష్ట్రంలో 3 శాతం కోటా వర్తింపజేసి ఉద్యోగాలు అందిస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జిల్లా ఒలింపిక్స్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ నేతృత్వంలో శనివారం నిర్వహించారు. చిత్తూరులో ర్యాలీ చేపట్టారు. పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రోజూ సాధన చేయాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తే నగదు ప్రోత్సాహకాలు వస్తాయన్నారు. చిత్తూరులోని మెసానికల్ మైదానంలో రూ.3 కోట్లతో క్రీడా ప్రాంగణాల అభివృద్ధి పనులు చేస్తామన్నారు. చుడా ఛైర్‌పర్సన్ హేమలత, డీఈవో లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు జయప్రకాష్, రాజేష్ కుమార్‌రెడ్డి, యువరాజులు, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్, ఒలింపిక్స్ సంఘాధ్యక్షుడు చంద్రశేఖర్

తిరుచ్చిపై ప్రసన్న వెంకన్న

వడమాలపేట మండలంలోని అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఊంజలసేవ, తిరుచ్చి సేవ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలు చేపట్టారు. రాత్రివేళ తిరుచ్చిపై గ్రామ వీధుల్లో స్వామి విహరించారు. ఆలయాధికారి వేణుగోపాల్, అర్చకులు తిప్పాచార్యులు, సూర్యకుమరాచార్యులు పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, వడమాలపేట

వేడుకగా కనగాలమ్మ తిరునాళ్ల

కార్వేటినగరంలో వెలసిన శ్రీకానగలమ్మ ఆలయంలో తిరునాళ్లలో భాగంగా శనివారం రాత్రి అమ్మవారు గ్రామవీధుల్లో ఊరేగారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. రాత్రి తిరువీధి ఉత్సవం జరిగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. **- న్యూస్‌టుడే, కార్వేటినగరం**

టోకెన్ దొరికితే చాలు గోవిందా!

అర్ధరాత్రి జారీతో భక్తుల బేజారు

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలో శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు శుక్రవారం అర్ధరాత్రి 12:15 గంటలకు 10 వేల సమయ నిర్దేశ ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేశారు. జారీ చేసిన గంటన్నర సమయంలో టోకెన్లు అయిపోయాయి. వీరికి శనివారం ఉదయం 11 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. అలాగే శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్లే భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

శుక్రవారం రాత్రి నుంచే రద్దీ

వరుసగా శనివారం, ఆదివారం రావడంతో తిరుపతిలోని టోకెన్లు జారీ చేసే మూడు కేంద్రాల వద్ద విపరీతమైన రద్దీ కనిపించింది. శుక్రవారం రాత్రి నుంచే ఆయా కేంద్రాల వద్ద టోకెన్ల కోసం భక్తులు బారులు తీరారు. అర్ధరాత్రే టోకెన్లు ఇవ్వడంతో మూడు కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. దాదాపు 27 వేల మంది భక్తులు టోకెన్ల కోసం వేచి ఉండగా, 10 వేల టోకెన్లు మాత్రమే జారీ చేయడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు.

భక్తుల బేజారు..: గత మాసం రోజులుగా తిరుపతిలో సర్వదర్శన టోకెన్లు ఇచ్చే మూడు కేంద్రాల వద్ద అర్ధరాత్రి సమయాల్లో టోకెన్లు జారీ చేయడంతో భక్తులు బేజారు పడుతున్నారు. చంటి పిల్లలు వృద్ధులు, సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు ఆ రోజు సాయంత్రం నుంచే టోకెన్ల కోసం ఆయా కేంద్రాల క్యూలైన్‌ల వద్ద పడికాపులు కాస్తున్నారు.

విష్ణు నివాసానికి టోకెన్ల కోసం వచ్చిన భక్తులు

లోపించిన సమన్వయం..

ఉన్నత అధికార యంత్రాంగం భక్తుల కష్టాలను వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ గత మాసం రోజులుగా ఏకరవుపెడుతున్నా అటువైపు ఏ ఉన్నత అధికారి తొంగి చూడటం లేదంటూ భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఉదయం పూట టోకెన్లు ఇవ్వాలని, మిగిలిన సమయాల్లో వచ్చిన వారిని నేరుగా తిరుమలకు పంపే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. ఇకనైనా ఉన్నత అధికార యంత్రాంగం టోకెన్ల జారీ సమయాలను సమీక్షించి ఒకే సమయంలో టోకెన్లు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించి, భక్తుల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు. లేదా టోకెన్ల సంఖ్యను 25 వేలకు పెంచాలని కొన్ని రోజులుగా భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

చిత్తూరు జిల్లా వార్తలు

పక్కాగా ఆసుపత్రుల్లో దస్త్రాల నిర్వహణ

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దస్త్రాలను పక్కాగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో నాగ శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లిలోని సత్యనారాయణపురం, మురకంబట్టు, చౌటపల్లి అర్బన్ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. అన్ని రకాల సేవల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సేవల్లో నిర్లక్ష్యం చేసినా, ఫిర్యాదులు అందినా చర్యలు చేపడతామన్నారు. ఆసుపత్రుల్లో ఔషధాల నిల్వలను పర్యవేక్షించాలన్నారు. వైద్యులు, సిబ్బందికి సూచనలు చేశారు.

ఏనుగుల దాడిలో పంట నష్టం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కౌండిన్య అభయారణ్యం సరిహద్దులోని తిమ్మయ్యగారిపల్లె వద్ద శుక్రవారం రాత్రి ఏనుగులు పంట పొలాలపై దాడులు చేశాయి. అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఐదు ఏనుగులు గ్రామ సమీపంలోని అరటి తోటపై విరుచుకుపడి పంటను ధ్వంసం చేశాయి. దాడి కారణంగా దాదాపు రూ.2 లక్షలు నష్టం జరిగినట్లు బాధిత రైతు జయకుమార్‌రెడ్డి వాపోయారు. ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలని అటవీ శాఖాధికారులకు విన్నవించారు. ఎఫ్‌బీవో అనిత, సిబ్బంది కలిసి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని చెప్పారు.

మంచి జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: ఆధునిక జీవన శైలిలో మారుతున్న ఆహారపు అలవాట్లు, సమయపాలన లోపం కారణంగా అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డా. మంతెన సత్యనారాయణరాజు అన్నారు. శనివారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో 'ఆరోగ్య పరిరక్షణ' అంశంపై రెండు రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తొలిరోజు తితిదే విద్యాసంస్థల విద్యార్థులకు, రెండో రోజు ఆదివారం తితిదే ఉద్యోగులు, పుర ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై సత్యనారాయణ రాజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారు. సత్యనారాయణరాజు మాట్లాడుతూ... జీవన విధానం ప్రకృతి నియమాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. సూర్యోదయం, సూర్యాస్తమయాలను అనుసరించి దైనందిన కార్యక్రమాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ, ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ నాగముని నాయక్, తితిదే డిప్యూటీ ఈవో గోవిందరాజన్, విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నడకకు వెళ్లి తిరిగిరాని లోకాలకు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: తెల్లవారు జామున స్నేహితులతో కలిసి సరదాగా నడకకు వెళ్లిన ఇంటర్ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాద ఘటన శనివారం ఉదయం పెళ్లకూరు మండలం పెన్నేపల్లి సమీపంలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నాయుడుపేట పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అదిత్యబామ్‌నే(17) స్నేహితులు బ్రహ్మయ్య, మన్వేష్, మరో ఇద్దరు యువకులతో ఉదయం 71 నంబరు జాతీయ రహదారిపై నడకకు వెళ్లారు. తిరుపతి నుంచి నాయుడుపేట వైపు వెళుతున్న మినీలారీ వీరిపైకి దూసుకు రావడంతో అదిత్యబామ్‌నే అక్కడికక్కడే మృతి చెందాడు. బ్రహ్మయ్య, మన్వేష్‌లు గాయ పడ్డారు. చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన విద్యార్థి అదిత్యబామ్‌నే తల్లిదండ్రులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారు. మేనకూరులో పరిశ్రమలో పని చేస్తున్నారు. తల్లిదండ్రులు శ్రవణ్‌సింగ్, రంజనా శోకసంద్రంలో మునిగి పోయారు. సీఐ సంగమేశ్వరరావు, ఎస్సై ఆదిలక్ష్మిలు విద్యార్థి మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నెలసరి మాత్రలు వికటించి మహిళ మృతి

కల్లూరు, న్యూస్‌టుడే: నెలసరి తేదీని ఆలస్యం చేసేందుకు మింగిన మాత్రలు వికటించి ఓ మహిళ మృతి చెందిన ఘటన పులిచెర్ల మండలంలో శనివారం జరిగింది. కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు వివరాల మేరకు.. తిరుపతి మండలం వినాయకనగర్‌కు చెందిన మణికంఠకు తిరుపతి రూరల్ మండలం పాడిపేటకు చెందిన రేఖ(31)తో రెండేళ్ల కిందట వివాహం జరిగింది. వీరు ప్రస్తుతం పులిచెర్ల మండలం ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని ఓ మామిడి తోటలో నివాసముంటున్నారు. శుక్రవారం రాత్రి రేఖ నెలసరి తేదీ ఆలస్యం చేసేందుకు మాత్రలు మింగారు. మందు వికటించడంతో ఆమె అపస్మారక స్థితికి చేరుకున్నారు. భర్త గమనించి హుటాహుటిన పీలేరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే రేఖ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శనివారం మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హంద్రీనీవా ప్యాకేజీ పనుల పరిధి మార్పు

ఈనాడు, అనంతపురం: హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ఫేజ్-2 ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టులో ప్యాకేజీ 18 కింద ఉన్న కాలువ పరిధిని (463 కి.మీ. నుంచి 490 కి.మీ. వరకు) అనంతపురం విభాగానికి బదులుగా తిరుపతిలోని ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్, మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ సర్కిల్-03 నియంత్రణలోకి బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులిచ్చింది. ఈ ప్యాకేజీ పరిధిలో కాంక్రీట్ లైనింగ్ పనులు, పర్యవేక్షణ, సాంకేతిక అనుమతులు వంటి బాధ్యతలన్నీ కొత్త విభాగానికి అప్పగించారు.

తాగునీరు ఇవ్వాలని నిరసన

నింద్ర, న్యూస్‌టుడే: గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మండల పరిధిలోని మేళంబాకం పంచాయతీకి చెందిన కన్నికాపురం ఎస్టీకాలనీ ప్రజలు మండల పరిషత్తు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఎంపీడీవో శివప్రసాద్‌వర్మకు వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులకు అందుబాటులో ఉండకపోవడంతో సమస్య ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదన్నారు. గ్రామానికి నీరు సరఫరా చేసే మోటారు పాడై వారం అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామస్థులు

టెట్ రద్దుకు ఉపాధ్యాయుల డిమాండ్

నగరి, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నగరిలో ఉపాధ్యాయులు శనివారం ర్యాలీ చేశారు. ఓంశక్తి ఆలయం నుంచి పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లారు.

నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

(c) eenadu